3rd ANNIVERSARY CELEBRATIONS

సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | మంగళవారం 05 నవంబర్, 2024 | సంపుటి : 03 / సంచిక : 278/ పేజీలు : 8 / వెల : రూ.5/-



ప్రజలకు చంద్రబాబు సర్కార్ గుడ్ న్యూస్..




## సోమశిల-శ్రీశైలం.. కృష్ణమ్మ ఒడిలో

# లాంచీ ప్రయాణం

- మీ కోసమే తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేక ప్యాకేజీలను ప్రారంభించింది
- సోమశిల నుంచి శ్రీశైలం వరకు రివర్ కమ్ రోడ్ ట్రిప్‌ను ఏర్పాటు చేసింది
- కుటుంబం అంతా కలిసి ఉండేది ఎప్పుడు? అంటే గుర్తుకు వచ్చేవి తీర్థయాత్రలే
- కేవలం గుడికి వెళ్లటమే కాకుండా అందులోనూ కాస్త భిన్నత్వం ఉంటే బాగుంటుంది

నిత్యం ఉరుకులు, పరుగుల జీవితంలో.. కాసేపు ప్రకృతి ఒడిలో సేదతీరదామని అనుకుంటున్నారా? మీ కోసమే తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేక ప్యాకేజీలను ప్రారంభించింది. సోమశిల నుంచి శ్రీశైలం వరకు రివర్ కమ్ రోడ్ ట్రిప్‌ను ఏర్పాటు చేసింది. ఆ విశేషాలేంటో చూద్దాం. నిత్యం ఉరుకులు పరుగుల జీవితం. కాసేపు సేద తీరుదామంటే ఎదురుగా కనిపించేది కాంక్రిట్ జంగిల్. కుటుంబం అంతా కలిసి ఉండేది ఎప్పుడు? అంటే గుర్తుకు వచ్చేవి తీర్థయాత్రలే. అలా అని కేవలం గుడికి వెళ్లటమే కాకుండా అందులోనూ కాస్త భిన్నత్వం ఉంటే బాగుంటుంది, అది కూడా ప్రకృతి ఒడిలో సేదతీరేలా ఉంటే ఇంకా బావుటుందనుకునే వారు మరికొందరు. అలాంటి వారి కోసమే తెలంగాణ పర్యాటక శాఖ ప్రత్యేక ప్యాకేజీలను ప్రారంభించింది. సోమశిల నుంచి శ్రీశైలం వరకు రివర్ కమ్ రోడ్ ట్రిప్‌ను ఏర్పాటు చేసింది. ఆ విశేషాలేంటో చూద్దాం.



### విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన

# డిప్యూటీ సీఎం..

**ప్రతి పాఠశాలలో ఆ సదుపాయం**

పిఠాపురం నియోజకవర్గ ప్రజలకు రుణపడి ఉంటానని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం అభివృద్ధి పనులు చేపడతామన్నారు. పిఠాపురం అభివృద్ధిపై మాస్టర్ ప్లాన్ తయారవుతోందని చెప్పారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల పిల్లలకు గుడ్ న్యూస్ చెప్పారు.

పిఠాపురం నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో నంబర్ వన్ చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. విద్య, క్రీడలు, శాస్త్ర మరియు సాంకేతిక రంగాల్లో ప్రగతి సాధన దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. సోమ వారం ఉదయం పిఠాపురం నియోజకవర్గ పర్యటనలో భాగంగా గొల్లప్రోలులోని బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. స్కూల్లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్‌ని ప్రారంభించారు. అనంతరం 10వ తరగతి విద్యార్థులతో ముఖా ముఖి మాట్లాడారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పిఠాపురం నియోజక వర్గానికి శాసన సభ్యుడిగా కాకుండా మీలో ఒకడిగా ఒక్క నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ..2వ పేజీలో

## నేనే హోం మంత్రి బాధ్యతలు...

# తీసుకుంటా..!

**పవన్ సంచలన కామెంట్స్**

హోంమంత్రి పదవిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తాను హోంమంత్రిని అయితే రాష్ట్రంలో పరిస్థితులు వేరేగా ఉంటాయని చెప్పారు. ఏపీలో జరుగుతున్న ఘటనలకు హోంమంత్రి వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలన్నారు.

- హోంమంత్రి పదవిని ఉద్దేశించి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు
- తాను హోంమంత్రిని అయితే రాష్ట్రంలో పరిస్థితులు వేరేగా ఉంటాయి
- ఏపీలో జరుగుతున్న ఘటనలకు హోంమంత్రి వంగలపూడి అనిత బాధ్యత తీసుకోవాలి
- రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల విషయంలో అధికారుల తీరుపై మండిపాటు
- క్రిమినల్‌కు కులం, మతం ఉండదు. రేప్ చేసిన వాళ్లను అరెస్ట్ చేయడానికి కులం అడ్డొస్తుందా?
- అధికారులు ఏం చేస్తున్నారు.. క్రిమినల్స్‌ను వదిలేయమని చట్టం చెప్తోందా..
- పోలీసులు, కలెక్టర్లు పదే పదే చెప్పించుకోవద్దని పవన్ హెచ్చరిక..లా అండ్ ఆర్డర్ కీలకమైనది
- శాంతిభద్రతలు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు
- మేము ఎవరినీ వెనకేసుకు రావడం లేదు.. మీరు కూడా వెనకేసుకు రావద్దన్నారు పవన్
- అధికారులు అలసత్వం వహిస్తే తానే హోం మంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుంది
- తాను, చంద్రబాబు క్లారిటీతో ఉన్నామన్న పవన్ కళ్యాణ్..
- ఈ పొత్తు స్థిరమైందని.. కొంతమంది వ్యక్తులు చేసే ప్రయత్నాలు తమ పొత్తును దెబ్బతీయలేవు

2లో



డిప్యూటీ సీఎం పవన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో జరుగుతున్న అఘాయిత్యాలు, అత్యాచారాల విషయంలో అధికారుల తీరుపై తీవ్రంగా మండిపడ్డారు. క్రిమినల్‌కు కులం, మతం ఉండదు. రేప్ చేసిన వాళ్లను అరెస్ట్ చేయ డానికి కులం అడ్డొస్తుందా? అధికారులు ఏం చేస్తున్నారు.. క్రిమినల్స్‌ను వదిలేయమని చట్టం చెప్తోందా అని ప్రశ్నించారు. పోలీసులు, కలెక్టర్లు పదే పదే చెప్పించుకోవద్దని పవన్ హెచ్చరిం చారు. లా అండ్ ఆర్డర్ కీలకమైనది. శాంతిభద్ర తలు కాపాడటంలో నిర్లక్ష్యం వహిస్తే ఊరుకునేది లేదన్నారు. మేము ఎవరినీ వెనకేసుకు రావడం లేదు.. మీరు కూడా వెనకేసుకు రావద్దన్నారు పవ న్. హోం మంత్రి అనిత కూడా బాధ్యతగా వ్యవ హరించాలన్నారు డిప్యూటీ సీఎం పవన్. తాను హోం మంత్రి బాధ్యతలు తీసుకుంటే పరిస్థితులు వేరేలా ఉంటాయన్నారు. అందరూ బాగుండాలని కోరుకునే వాడిని నేను. మాది ప్రతీకార ప్రభుత్వం కాదు.. అలాగని చేతగాని ప్రభుత్వం కాదు. అధి కారులు అలసత్వం వహిస్తే తానే హోం మంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. కూట మి పార్టీల్లోని నేతల తీరుపైనా పవన్ కీలక వ్యాఖ్య లు చేశారు. కూటమిని ఎవరు చెడగొట్టలేరని, వ్యక్తులు వచ్చి ఎవరికి వారు సొంత పెత్తనం

## ఏపీ ప్రభుత్వ ఉద్యోగాల్లో...

# స్పోర్ట్స్ కోటా పెంపు..!


**ఆ పథకం గెలిస్తే రూ.7 కోట్ల ప్రోత్సాహకం**

### రాష్ట్రంలో నూతన క్రీడా విధానంపై సీఎం చంద్రబాబు రివ్యూ

- అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ నూతన పాలసీ ఉంటుంది
- అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సీఎం చర్చలు
- రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌తో పాలసీని సిద్ధం
- ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు..
- గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు
- ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు
- ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం
- యూనిఫాం సర్వీసెస్ లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు
- సీఎం సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహాలు ప్రతిపాదించారు
- పతకాలు సాధించే క్రీడాకారులకు భారీ ప్రోత్సాహకాలు...

2లో

రాష్ట్రంలో నూతన క్రీడా విధానంపై సీఎం చంద్రబాబు రివ్యూ చేశారు. క్రీడలకు ప్రోత్సాహం, క్రీడల నిర్వహణ, మౌలిక సదుపాయాలు, పల్లెల్లో క్రీడా స్థలాల ఏర్పాటుపై అధికారులతో చర్చించారు.



రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు డు సచివాలయంలో సమీక్ష నిర్వ హించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఏపి స్పోర్ట్స్ నూతన పాలసీ




ఉంటుందని సీఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సీఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ తో పాలసీని సిద్ధం చేశారు. స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం, గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్ లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సాహకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు, క్రీడా సంఘాలతో



**ప్రపంచ ముఖ్య ఐదు నగరాల్లో ఒకటిగా**

# అమరావతి

- గత ప్రభుత్వం రాజధాని పేరుతో మూడుముక్కలాట ఆడింది
- ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత
- రాజధాని అమరావతి పనులను వేగవంతం చేశాం
- ప్రపంచంలోని ఐదు ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా
- అమరావతి నిలిచేలా చర్యలు
- జులై 24న చీఫ్ ఇంజినీర్లతో సాంకేతిక కమిటీ వేశాం...
- 2014-19 సమయంలో టెండర్ ఇచ్చిన పనుల గడువు ముగిసింది
- పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు
- 29న నివేదిక ఇచ్చింది
- అన్ని పనులకు సంబంధించి డిసెంబర్ చివరిలోగా
- టెండర్లు పిలవాలని ఆదేశించాం
- మూడేళ్లలో పనులు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు
- ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్ల రుణం ఇస్తుంది..
- మంత్రులు, జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేల కోట్లకు
- టెండర్లు పిలుస్తాం
- రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు మొదలు
- నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరి వద్ద
- రిజర్వాయర్ నిర్మాణం చేపడతాం : మంత్రి నారాయణ

2

సూర్య

మంగళవారం 05 నవంబర్, 2024

# ఏపీ ప్రభుత్వ ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా పెంపు..

(మొదటిపేజి తరువాయి)

సమన్వయం, టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీల కంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామ స్థాయి నుంచి క్రీడల ప్రోత్సాహకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటి వరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్ ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. యూనిఫాం సర్వీసెస్ లో 3 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్ లో గ్రేడ్ 3 కోచ్ ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలంపిక్స్, ఏషియన్ గేమ్స్, వరల్డ్ చాంపియన్స్, నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో పతకాలు పొందిన వారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఇప్పటి వరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా..ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహలు ప్రతిపాదించారు.


**పతకాలు సాధించే క్రీడాకారులకు భారీ ప్రోత్సాహకాలు...**
పతకాలు సాధించే వారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సీఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సీఎం అన్నారు. ఒలంపిక్స్ లో బంగారు పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా దీన్ని ఇకపై రూ.7 కోట్లు ఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా..ఇకపై రూ.5 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి ఇప్పటి వరకు రూ. 30 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలంపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సీఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించిన వారికి రూ.2 కోట్లు, కాంస్య పతకం సాధించిన వారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్స్ గేమ్స్ లో పాల్గొన్న వారికి రూ.10 లక్షలు ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ ఫిప్, వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్ లో బంగారు పథకం సాధించిన వారికి రూ.10 లక్షలు, రజతం సాధించిన వారికి రూ.5 లక్షలు, కాంస్య పథకం సాధించిన వారికి రూ.3 లక్షల ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్, నేషనల్ స్కూల్ గేమ్స్ లో బంగారు పతకం సాధించిన వారికి రూ.2.50 లక్షలు, రజత పతకం సాధించిన వారికి రూ.2 లక్షలు, కాంస్యం సాధించిన వారికి రూ.1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలంపిక్, ఏషియన్ గేమ్స్ లో పతకాలు సాధించిన వారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదే విధంగా స్పోర్ట్స్ సిటీగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి, వైజాగ్, అమరావతిలో ఇంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడా పాఠశాల గిరిజనుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రాలు, గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్ లో ఏపీ నుండి జట్లు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఏపీకి వరంగా సముద్ర తీరం, కొండలు, అడవులు ఉన్నాయని మౌంటెయిన్ బైకింగ్, వాటర్ స్పోర్ట్, నేచర్ ఫోటో గ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని%ౌ%అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్ గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వస్తాయని%ౌ%ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని%ౌ%వారు ఒలంపిక్స్ లో కూడా సత్తా చాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు%ౌ%.స్వచ్ఛందంగా ఆసక్తి చూపే వ్యక్తులు, సంస్థల ద్వారా మౌళిక సదుపాయాల కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులు చేసి కేబినెట్ లో నూతన పాలసీ తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, శాప్ ఛైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు చంద్రబాబు సర్కార్ గుడ్ న్యూస్..

**సబ్సిడీకి వంట నూనె, కంది పప్పు, పంచదార..**

**ఏపీ ప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజలకు ఉపశమనం కలిగించేందుకు కందిపప్పు, పంచదారను సబ్సిడీ ధరలకు అందించాలని నిర్ణయించింది. పామాయిల్ కూడా ప్రత్యేక కౌంటర్ల ద్వారా తక్కువ ధరకు అందించనుంది.. ధరల స్థిరీకరణ కోసం 500 కోట్ల రూపాయల నిధిని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రులు ప్రకటించారు.**

ఏపీలో పేద, మధ్యతరగతి ప్రజలకు ఊరట కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తోంది కూటమి ప్రభుత్వం. నిత్యావసర వస్తువులను సబ్సిడీ ధరలపై ఇచ్చేందుకు ఏర్పాట్లు చేస్తోంది.



ప్రత్యేక కౌంటర్ల ద్వారా పామాయిల్ అమ్మకాలను చేపట్టనుంది. ఈ మేరకు సోమవారం పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన ధరల పర్యవేక్షణ పై మంత్రుల కమిటీ సమావేశమైంది. ఆర్థిక శాఖామంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ శాఖామంత్రి అచ్చెన్నాయుడు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ప్రస్తుతం మార్కెట్లో ధరల పరిస్థితిని మంత్రులు, అధికారులు సమీక్షించారు. బియ్యం, కందిపప్పు, టమాటా, ఉల్లి ధరల నియంత్రణపై చర్చించింది కమిటీ. టమాటా, ఉల్లి నిల్వ చేసుకునే పద్ధతులపై మంత్రుల కమిటీ అధ్యయనం చేసింది. పెరిగిన వంటనూనె ధరలు సామాన్యులకు భారంగా మారినట్టు మంత్రుల కమిటీ గుర్తించింది. పెరిగిన వంటనూనె ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కలిగించడానికి చర్యలు చేపట్టాలని నిర్ణయించింది. ప్రత్యేక కౌంటర్ల ద్వారా లీటర్ పామాయిల్ 110 రూపాయలకు ప్రజలకు అందించనుంది. రైతు బజార్‌తో పాటు రాష్ట్రంలోని 2200 రిటైల్ అవుట్ల ద్వారా సబ్సిడీ ధరలకు నిత్యావసరాల అమ్మకాలు చేపట్టాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. కందిపప్పు కేజీ 67 రూపాయలు, పంచదార అర కేజీ 16 రూపాయలకు అందించనుంది. ధరల స్థిరీకరణ కోసం 500 కోట్లతో నిధి ఏర్పాటు చేయాలని భావిస్తోంది. గత నెలలో సబ్సిడీలో టమాటా, ఉల్లిపాయలు అమ్మడంతో ధరలు దిగివచ్చాయని అధికారులు చెబుతున్నారు.

## నేనే హోం మంత్రి బాధ్యతలు తీసుకుంటా..

**(మొదటిపేజి తరువాయి)** చేసుకుని గేమ్స్ ఆడితే తమను ఏమీ చేయలేరన్నారు. తాను, చంద్రబాబు క్లారిటీతో ఉన్నామన్న పవన్ కళ్యాణ్.. ఈ పొత్తు స్థిరమైందని.. కొంతమంది వ్యక్తులు చేసే ప్రయత్నాలు తమ పొత్తును దెబ్బతీయలేవన్నారు.

## దువ్వాడ పుట్టినరోజు..

**స్పెషల్ గిఫ్ట్ ఇచ్చిన మాధూరి..**

**ప్రస్తుతం దువ్వాడ శ్రీనివాస్ భార్య, కుమార్తెలు ఆయనకు దూరంగా ఉన్నారు. దివ్వెల మాధురితో కలిసి ప్రయాణం సాగిస్తున్నారు. ఈ విషయంలో ఎవరు ఏమన్నా తగ్గడం లేదు. తాజాగా దువ్వాడ శ్రీనివాస్ పుట్టినరోజు జరుపుకున్నారు. ఈ సందర్భంగా దువ్వాడకు సర్‌ప్రైజ్ గిఫ్ట్ ఇచ్చారు దివ్వెల మాధురి.**

ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్, దివ్వెల మాధురి ప్రస్తుతం నెట్టింట మంచి ట్రెండింగ్‌లో ఉన్న నేమ్స్. లివ్ ఇన్ రిలేషన్‌లో ఉంటూ గత కొన్ని రోజులుగా చెట్టాపట్టాలు వేసుకుని



తిరుగుతున్న ఈ జంట ప్రవర్తన కాస్త వివాదాస్పదం అయింది కూడా. ఎవరేమన్నా, ఏదేమైనా మా ప్రేమను ఆపలేరు.. మమ్మల్ని విడదీయలేరు అంటూ వారు ప్రయాణం సాగిస్తున్నారు. ప్రస్తుతం తమ భాగస్వాములతో విడాకుల అంశం కోర్టు పరిధిలో ఉందని.. అది తేలిన తర్వాత మ్యారేజ్ చేసుకుంటామంటూ కుండబద్దలు కొట్టారు. తాజాగా దువ్వాడ శ్రీనివాస్ బర్త్ డే సందర్భంగా వేడుకలు ఘనంగా జరిగాయి. దివ్వెల మాధురితో కలిసి దువ్వాడ శ్రీనివాస్ బర్త్ డే వేడుకలు జరుపుకున్నారు. ఇక దువ్వాడ పుట్టినరోజు సందర్భంగా దివ్వెల మాధురి కాస్ట్లీ గిఫ్ట్ ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్‌కు బర్త్‌డే గిఫ్ట్‌గా ఖరీదైన వాచీ అందించారు. ఈ వాచ్ ఖరీదు సుమారుగా రూ.2 లక్షలు వరకూ ఉండొచ్చని చెబుతున్నారు. ఇక ఇటీవల ఈ జంట తిరుమల పర్యటన వివాదాస్పదమైంది. అనంతరం తిరు మాఢ వీధుల్లో ఫొటోలు దిగుతూ సందడి చేశారు. దీంతో విజిలెన్స్ అధికారులతో పాటు పలు సంఘాలు ఇద్దరి తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశాయి. పవిత్రమైన మాఢవీధుల్లో ఫోటో షూట్లు చేయడం, తమ వ్యక్తిగత విషయాలు పంచుకోవడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు%ౌ% ఇద్దరిపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి 41ఏ నోటీసులు జారీ చేశారు. విచారణకు తిరుమల రావాలని ఆదేశించారు.

## విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పిన డిప్యూటీ సీఎం..



**(మొదటిపేజి తరువాయి)** అభివృద్ధి చేస్తే చాలు అన్న లక్ష్యంతో ముందుకు వెళ్తున్నాము. నేను చదువుకునే రోజుల్లో నాయకులు ఎలా ఉండాలి అని ఊహించుకున్నానో.. అలా అవ్వాలని ప్రయత్నం చేస్తున్నాను. విద్యార్థులు ఎంత బాగా చదువుకుంటే దేశం అంత అభివృద్ధి చెందుతుంది. ముఖ్యంగా పాఠశాలల్లో మరుగుదొడ్లు, తాగడానికి నీరు, ఆట స్థలాలు బాగుంటే ఆహ్లాదకర వాతావరణంతో విద్యార్థులు బాగా చదువుకుంటారు. విద్యార్థులకు చదువు ఎంత ముఖ్యమో క్రీడలు కూడా అంతే ముఖ్యం. మనసు ఎంత బలంగా ఉంటుందో శరీరం కూడా అంతే బలంగా ఉండాలి. అప్పుడే పరిపూర్ణంగా విద్యాభ్యాసం సాధ్యపడుతుంది. విజువల్ థింకింగ్ మీద దృష్టి సారించాలి. డ్రాయింగ్ స్కిల్స్ బాగుంటే చదివిన చదువు కూడా ఎక్కువగా గుర్తు ఉంటుంది. ఉపాధ్యాయులు మైండ్ మ్యాపింగ్ మీద దృష్టి సారించాలి. అవసరం అయితే మైండ్ మ్యాపింగ్ మీద వర్క్ షాపు నిర్వహించాలి" అన్నారు.

**కంప్యూటర్ ల్యాబ్స్ ఏర్పాటుకు హామీ..** విద్యార్థులతో ముఖాముఖీ సమావేశంలో భాగంగా పవన్ కళ్యాణ్ తరగతి గదిలోని ప్రతి విద్యార్థి పేరు అడిగి తెలుసుకుని కరచాలనం చేశారు. పాఠశాలకు ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలా అని పవన్ కళ్యాణ్ అడుగగా.. కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయమని విద్యార్థులు కోరారు. తక్షణం స్కూలు ప్రధాన ఉపాధ్యాయురాలిని పిలిచి కంప్యూటర్ ల్యాబ్ ఏర్పాటు చేయడానికి ఎన్ని కంప్యూటర్లు కావాలని ఆరా తీశారు. త్వరలోనే పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లోనూ కంప్యూటర్ ల్యాబ్ లు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

## విషాదం.. స్కూల్ గేటు మీద పడి ఆరేళ్ల చిన్నారి మృతి



రంగారెడ్డి జిల్లా హయత్‌నగర్‌లోని జిల్లా పరిషత్ హైస్కూలు గేటు విరిగి ఒకటో తరగతి విద్యార్థి మృతి చెందాడు. మృతి చెందిన బాలుడు ముదిరాజ్ కాలనీకి చెందిన అజయ్ (7)గా పోలీసులు గుర్తించారు. ప్రమాదంపై కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. హైదరాబాద్ శివారు రంగారెడ్డి జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. హయత్‌నగర్‌లోని జడ్పీ హైస్కూల్‌లో గేటు విరిగి మీద పడటంతో ఒకటో తరగతి బాలుడు మృతిచెందాడు. బాలుడిని అజయ్(6)గా గుర్తించారు. సమాచారం తెలుసుకున్న కుటుంబ సభ్యులు తమ బిడ్డ మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. స్కూల్ సిబ్బంది నిర్లక్ష్యమే తమ బిడ్డ మృతికి కారణమని ఆరోపించారు.

## తెలంగాణ నుంచి ఏపీకి మళ్లిన అఘోరీ అలజడి..

**టోల్‌ప్లాజా దగ్గర హంగామా**

అఘోరీ అలజడి.. ఆంధ్రా నుంచి తెలంగాణకు మళ్లింది. టోల్‌గేట్ పేమెంట్ విషయంలో గొడవ చెలరేగింది. దీంతో తనతో అసభ్యంగా ప్రవర్తించారని.. అఘోరీ నానా హంగామా




చేశారు. అఘోరీ అలజడి తెలంగాణ నుంచి ఏపీకి మళ్లింది. అనకాపల్లిలోని నక్కపల్లి టోల్‌ప్లాజా దగ్గర అఘోరీ నానా హంగామా చేసింది. టోల్‌గేట్ పేమెంట్ విషయంలో అఘోరీకి.. అక్కడి సిబ్బందికి మధ్య కాసేపు వాగ్వివాదం జరిగింది. కాసేపటికి పేమెంట్ లేకుండానే కారుని ముందుకు వెళ్లనిచ్చారు టోల్‌ప్లాజా సిబ్బంది. కార్ యూటర్న్ తీసుకుని వచ్చి మళ్లీ గొడవకు దిగారు అఘోరీ. టోల్‌ప్లాజా సిబ్బంది తనతో అసభ్యంగా ప్రవర్తించారని ఆరోపించారు. దీంతో రెండున్నర గంటలపాటు నక్కపల్లి టోల్‌ప్లాజా దగ్గర హైడ్రామా నడిచింది. టోల్‌ప్లాజాలో సీసీ ఫుటేజ్ ఇవ్వాలని అఘోరీ డిమాండ్ చేశారు. సీసీఫుటేజ్ ఇచ్చిన తర్వాత అక్కడున్నవారికి శాపనార్థాలు పెట్టారు. తనను కావాలని తాకి సారీ చెబుతున్నారని బిగ్గరగా 'మీకు చేతనైంది మీరు చెయ్యండి, నాకు చేతేనైంది నేను చేస్తా'నని అక్కడివారికి వార్నింగ్ ఇచ్చారు.

## ఏపీలోని ఈ ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు

**తెలుగు రాష్ట్రాలకు మరో అల్పపీడన ముప్పు పొంచి ఉంది. ఈ నెల 5 లేదా 6న వాయవ్య బంగాళాఖాతంలో ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. 6వ తేదీ తర్వాత ఉష్ణోగ్రతలు తగ్గుతాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.**

ఆగ్నేయ బంగాళాఖాతంలో ఉన్న ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మీ. ఎత్తులో విస్తరించింది ఉంది. ఆంధ్రప్రదేశ్, యానాం లో దిగువ ట్రోపో ఆవరణం లో ఈశాన్య మరియు తూర్పు దిశగా గాలులు వీస్తున్నాయి. ఈ క్రమంలో రాబోవు మూడు రోజులకు వాతావరణ సూచనలు, ఉష్ణోగ్రతలు సూచనలు ఇప్పుడు తెలుసుకుందాం... ఉత్తర కోస్తాంధ్ర యానాం, దక్షిణ కోస్తా, రాయలసీమ ప్రాంతాల్లో సోమవారం, మంగళవారం, బుధవారం తేలికపాటి



నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముందని వ్వాతావరణ శాఖ తెలిపింది. శ్రీసత్యసాయి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణము కంటే 2 నుండి 4 డిగ్రీలు అధికంగా నమోదు అయ్యే అవకాశము వుందని పేర్కొంది. ఇక బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే సూచనలు కనిపిస్తున్నాయి. అది ఏర్పడితే.. నవంబర్ 7 నుంచి 11వ తేదీ వరకు రాయలసీమ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది..

## ప్రపంచ ముఖ్య ఐదు నగరాల్లో ఒకటిగా అమరావతి

**గత ప్రభుత్వం రాజధాని పేరుతో మూడుముక్కలాట ఆడింది**
**ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులను వేగవంతం చేశాం**
**ప్రపంచంలోని ఐదు ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా అమరావతి నిలిచేలా చర్యలు**
**జులై 24న చీఫ్ ఇంజినీర్లతో సాంకేతిక కమిటీ వేశాం...**
**2014-19 సమయంలో టెండర్ ఇచ్చిన పనుల గడువు ముగిసింది**
**పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక ఇచ్చింది**
**అన్ని పనులకు సంబంధించి డిసెంబర్ చివరిలోగా టెండర్లు పిలవాలని ఆదేశించాం**
**మూడేళ్లలో పనులు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు**
**ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్ల రుణం ఇస్తుంది..**
**మంత్రులు, జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేల కోట్లకు టెండర్లు పిలుస్తాం**
**రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు మొదలయ్యాయి**
**నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతాం : మంత్రి నారాయణ**

**అమరావతి :** గత ప్రభుత్వం రాజధాని పేరుతో మూడుముక్కలాట ఆడిందని మంత్రి నారాయణ అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజధాని అమరావతి పనులను వేగవంతం చేశామని చెప్పారు.




ప్రపంచంలోని ఐదు ముఖ్యమైన నగరాల్లో ఒకటిగా అమరావతి నిలిచేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి నారాయణ మాట్లాడారు. "జులై 24న చీఫ్ ఇంజినీర్లతో సాంకేతిక కమిటీ వేశాం. 2014-19 సమయంలో టెండర్ ఇచ్చిన పనుల గడువు ముగిసింది. పనులకు సంబంధించి చీఫ్ ఇంజినీర్ల కమిటీ అక్టోబరు 29న నివేదిక ఇచ్చింది. అన్ని పనులకు సంబంధించి డిసెంబర్ చివరిలోగా టెండర్లు పిలవాలని ఆదేశించాం. మూడేళ్లలో పనులు పూర్తి కావాలని సీఎం ఆదేశించారు. ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్ల రుణం ఇస్తుంది. మంత్రులు, జడ్జిలు, ఇతర బంగ్లాలకు రూ.41 వేల కోట్లకు టెండర్లు పిలుస్తాం. రూ.30వేల కోట్ల టెండర్లకు సంబంధించి పనులు మొదలయ్యాయి. నీరుకొండ, కృష్ణాయపాలెం, శాఖమూరి వద్ద రిజర్వాయర్ నిర్మాణం చేపడతాం. ఉండవల్లి వద్ద 7,350 క్యూసెక్కులు పంపింగ్ చేసేలా ఏర్పాట్లు చేస్తాం. ఇంజినీర్ల కమిటీ నివేదిక ప్రకారం సీఆర్‌డీఏ ముందుకెళ్తుంది" అని నారాయణ తెలిపారు.

### పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన

# ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

**బూర్గంపాడు నవంబర్ 04 సూర్య న్యూస్:** బూర్గంపాడు మండలం లక్ష్మీపురం గ్రామాల్లో వ్యవసాయ మార్కెట్లో సీసీఐ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పత్తి కొనుగోలు కేంద్రాన్ని



సోమవారం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే పత్తిని ఎక్కువగా పండించే మండలం మన బూర్గంపాడు మండలం అని ఎక్కువ దిగుబడి కూడా బూర్గంపాడు మండలంలోనే సేకరిస్తున్నారని సీసీఐ కేంద్రాన్ని మీ అందరి సమక్షంలో ప్రారంభించుకోవడం చాలా సంతోషంగా ఉందని రైతు సోదరులకు 2024,25 సంవత్సరానికి సంబంధించి ప్రకటించిన మద్దతు ధర కింటాకు 7581 రూపాయి కేటాయించడం జరిగిందని ఆ మద్దతు ధర పొందాలంటే సిసిఐ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. రైతులను ఎవరిని కూడా ఇబ్బంది పెట్టకుండా రైతును సంతోషంగా పండించినటువంటి పత్తిని సిసిఐ కేంద్రం వారు ఒప్పుకునే విధంగా వెసులుబాటు ఉండాలని రైతుల పక్ష విపేక్షత చూపొద్దని అన్నారు. ఈ కార్యక్రమానికి డీసీఎంఎస్ చైర్మన్ శ్రీనివాసరావు , ప్రభుత్వ వ్యవసాయ శాఖ అధికారులు, బూర్గంపాడు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు దుగ్గంపూడి కృష్ణా రెడ్డి , కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### మోతాదుకు మించి మద్య పానం

# ధన,ప్రాణ నష్టమే

**కొత్తపేట పోలీసు స్టేషన్ సి ఐ కొండలరావు మందు బాబులకు హితబోధ**

**విజయవాడ నవంబర్ 04 సూర్య న్యూస్** మోతాదుకు మించి మద్యం సేవించి మోటర్ వాహనాలు నడపడం వల్ల ధన,ప్రాణనష్టం జరుగుతుందని కొత్తపేట పోలీసు స్టేషన్ సి



ఐ కొండలరావు ఆదివారం రాత్రి మందు బాబులకు హితబోధ చేశారు. చిట్టినగర్ సెంటర్ లో "డ్రంక్ అండ్ డ్రైవ్ " కార్యక్రమంలో భాగంగా స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆధ్వర్యంలో కొత్తపేట ఎస్ ఐ హరి ప్రసాద్ వాహనాల చోదకులను నిలువరించి బ్రీతింగ్ ఎనలైజర్ ద్వారా మోతాదు మించి మద్యం సేవించి వాహనాలు నదువుతున్న వారికి కేసులు రాశారు. కొత్తపేట సి ఐ తనదైన శైలిలో వాహనాల యజమానులకు అవగాహన హితవచనాలు పలికారు. మోతాదుకి మించి మద్యం సేవించి వాహనాలు నడిపితే ఆ మత్తులో రోడ్డు ప్రమాదాలు జరుగుతాయని, తద్వారా ఎదుటివారికి, లేదా వాహన చోదకులకు తీవ్ర గాయాలతో ప్రాణనష్టం జరిగే అవకాశాలు ఉన్నాయన్నారు. లేదా ఇలాంటి చెకింగు సందర్భంగా తాము కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరిస్తే వేలాది రూపాయలు జరిమానా రూపంలో నష్టం జరుగుతుందన్నారు. అంతే గాకుండా జైలు శిక్ష కుడా పడుతుందన్నారు. ఇన్నిరకాలుగా నష్టం వాటిల్లే మద్యపానం మానుకొండని హితబోధ చేశారు.

### సిపిఎం పార్టీ మూడవ మహాసభలు

# జయప్రదం చేయాలని పిలుపు

**ప్రొద్దుటూరు నవంబర్ 04 సూర్య న్యూస్** సిపిఎం పార్టీ మూడవ మహాసభలు జయప్రదం చేయాలని సిపిఎం కార్యాలయం లో ప్రెస్ మీట్ సిపిఎం కార్యదర్శి





సత్యనారాయణ మీడియా తో మాట్లాడుతూ మూడవ మహాసభ నవంబరు 6 ఉదయం 10 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ మహాసభకు పార్టీ సభ్యులందరూ హాజరై జరిగిన మూడు సంవత్సరాల కాలంలో కార్మికులకు ప్రజలకుసమాజానికి ఏ విధంగా ఉపయోగపడే పనులు చేశామని సమీక్ష చేసుకొని రాబోయే మూడు సంవత్సరాల కాలానికి ప్రభుత్వాలు ఇచ్చిన హామీలపై ఆందోళనలు కేంద్రంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన బిజెపి రాష్ట్రం విడిపోయే సందర్భంగా ఇచ్చిన హామీలను ప్రత్యేక హెూదా అయితేనేమి కడప జిల్లా స్టీల్ ప్లాంట్ అయితేనేమి పట్టించుకున్న పాపాన పోలేదు వీటిపై రాబోయే రోజుల్లో ప్రజలను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు రూపొందిస్తామని అన్నారు ఏ విధంగా ప్రజల కోసం సమాజం కొరకు పనిచేయాలని అజెండా నిర్ణయించుకుని ప్రజలకు ఇబ్బందికరమైన తక్షణ సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకువచ్చి ఆందోళన కార్యక్రమాలు చేస్తామని తెలిపారు మరియు ఈ మహాసభలకు సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యులు బి మనోహర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాజా హాజరవుతారని తెలిపారు సిపిఎం సుందరయ్య నగర్ ఏరియా కార్యదర్శి పి శేఖర్ అమృత నగర్ ఏరియా పార్టీ సభ్యుడు చెన్నారెడ్డి ఆటో శాఖ కార్యదర్శి శీనుచంద్రారెడ్డి పాల్గొన్నారు.

# చదువులో స్నేహమేరా జీవితం

**పూర్వ విద్యార్థుల వన సమారాధన**

**ఆత్రేయపురం నవంబర్04 సూర్య న్యూస్:** చదువుకోవడం ఆ తీపి అనురాగాలు మర్చిపోలేని జ్ఞాపకాలను మిగులుస్తుందో ఈ పూర్వ విద్యార్థుల కలయిక





తెలియపరుస్తుంది. మండలం ర్యాలీ గ్రామం లోని రామకృష్ణ జిల్లా పరిషత్ హై స్కూల్ 1987 బ్యాచ్ విద్యార్థులు ర్యాలీ గ్రామంలోని మల్లవరపు సూరిబాబు ఆధ్వర్యంలో వన సమారాధన కార్యక్రమం నిర్వహించుకున్నారు. పాఠశాలలో చదువుకునే అనేక ప్రాంతాల్లో నివాసం ఉంటున్న విద్యార్థులు స్నేహితులు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని ఒకరినొకరు కలుసుకొని ఆనందాలు పంచుకున్నారు. పలు ఆటలు నిర్వహించుకుని ఆనందంగా గడిపారు. ఒకరికొకరు క్షేమాసమాచారాలు తెలుసుకున్నారు. ఏర్పాటు చేసిన విందును ఆరగించి వారి ముచ్చట్లు పంచుకుటూ,ప్రతి సంవత్సరం ఇలాగే కలవాలని కోరుకున్నారు.

# మహాసభలను విజయవంతం చేయండి-ఏఐఎస్ఎఫ్

**రాయదుర్గం నవంబర్ 04సూర్య న్యూస్** విద్యార్థి రాష్ట్ర మహాసభలు నవంబర్ 27, 28, 29, 30 వ తేదీలో విజయనగరం నగరంలోని మహాసభలను విజయవంతం చేయండి. సోమవారం రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేశారు . ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నియోజకవర్గ అధ్యక్షులు శశికుమార్ మాట్లాడుతూభారతదేశానికి సంపూర్ణ స్వాతంత్రం కావాలని బ్రిటిష్ పరాయి వలసవాదులను తరిమికొట్టాలని వీరోచిత పోరాటం చేసి దేశానికి అంకితం ఇచ్చిన భగత్ సింగ్ రాజ్ గురు సుగుదేవ్ వారి ఆశయాల సాధన కోసం.దేశ బడ్జెట్లో విద్యారంగానికి 10 శాతం రాష్ట్ర బడ్జెట్లో విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలని గత కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు నిమ్మకు నేరెత్తినట్టు వివరిస్తున్నారని తక్షణమే కేంద్ర బడ్జెట్లో 10% రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం విభజన హామీలలో




భాగంగా అనంతపురం జిల్లా సెంట్రల్ యూనివర్సిటీ కడప ఉక్కు పరిశ్రమ పెట్రోలియం యూనివర్సిటీలకు నిధులు కేటాయించాలని తెలిపారు. అధికారంలోకి వస్తే ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తానన్న నరేంద్ర మోడీ మాటలు ప్రభుత్వం వదిలేసిందని ఉద్యోగ ఉపాధి కల్పన ఊసులేదని అందుకే అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ బిజెపి మతోన్మాద కాషాయకరణకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా పోరాటం నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా అధికారంలోకి వచ్చిన ఎన్డీఏ ప్రభుత్వం ఎన్నికల్లో హామీలో భాగంగా జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేసి ఉన్నత చదువులు చదివేందుకు అవకాశం కల్పించాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థులను పెంచేందుకు కృషి చేయాలన్నారు.

## ర్యాలీ కేశవ స్వామి కి భక్తులు విరాళం



**ఆత్రేయపురం నవంబర్04 సూర్య న్యూస్:** ర్యాలీ ఆలయ అభివృద్ధికి భక్తులు విరాళం అందజేశారు. ప్రముఖ పుణ్యక్షేత్రమైన ముందు పురుషరూపం ఎనకాల స్త్రీ రూపం కలిగి స్వయంభు వెలసిన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయ అన్నదాన అభివృద్ధికి విశాఖపట్నం వేగిరాజు కాశి విశ్వనాథరాజు, శ్రీదేవి, దంపతులు కలిసి 10,000 రూపాయలు ఆలయ అధికారులకు అందజేయగా, తణుకు కోడవలి హైమావతి వారి శేషావతారం జ్ఞాపకార్థం స్వామి వారి అన్నదానానికి పదివేల 116 రూపాయలను ఆలయ అధికారులకు అందజేశారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి విరాళాధాతలకు కేశవ స్వామి చిత్రపటం అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్వామివారి చరిత్ర పుస్తకం అందజేశారు.

# శివనామ స్మరణతో మారుమ్రోగిన శైవక్షేత్రాలు

**ర్యాలీ ఉమా కమండలేశ్వర స్వామి శైవ క్షేత్రాల్లో దీపకాంతులు**

**ఆలయాల్లో కార్తీక సోమవారం సందడి**

**ఆత్రేయపురం నవంబర్04 సూర్య న్యూస్:** పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం నియోజకవర్గం లో గల శైవక్షేత్రాలు ఎక్కడ చూసినా శివనామస్మరణతో మార్మోగాయి. ఓం



నమఃశివాయ హరహర మహా దేవ శంభో శంకర అంటూ భక్తులు భక్తి శ్రద్ధలతో ఆది దేవుడిని పుజిం చారు. ప్రసిద్ధిగాంచిన స్వయంభూ క్షేత్రమైన ర్యాలీ ఉమకమండలేశ్వర



స్వామి దేవాలయం నందు తెల్లవారు జాము నుండే విశేష సంఖ్యలో భక్తులు ఆలయానికి తరలి వచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించుకున్నారు. అర్చకులు స్వామి శంకరాచార్యులు వారికి పంచా మృతాలతో అభిషేకాలు నిర్వహించారు. అత్యధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో క్యులైన్లు కిక్కిరిసిపోయాయి. మహిళలు కార్తీక దీపాలను వెలిగించారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి భాగవతుల వెంకటరమణమూర్తి భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే శివాలయం విద్యుత్ కాంతిలతో అలంకరించారు. ర్యాలీ జగన్మోహిని కేశవ స్వామి ఆలయం శివాలయం అభివృద్ధి ధ్యేయంగా నిర్వహిస్తున్నట్లు కార్య నిర్వహణ అధికారి తెలిపారు. అలాగే ఏడు వారాల వెంకన్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి కార్య నిర్వహణ అధికారిగా గతంలో పనిచేసిన ఈయన శ్రీ జగన్మోహిని కేశవ స్వామి ఉమాకమండలేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపట్టారు.

### బాధితుని కుటుంబానికి ఎల్ఓసి చెక్కును

# అందజేసిన ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట నవంబర్ 04 సూర్యన్యూస్** పట్టణంలోని రంగస్వామి బజారునకు చెందిన బిల్లకంటి కార్తీక్ ఆరోగ్యం బాగోలేక విజయ వాడ అంకుర హాస్పిటల్ నందు జాయిన్ అయ్యాడు. వారిది రోజు గడవడం చాలా



కష్టంగా ఉన్న కుటుంబం. ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)ను ఆశ్రయించగా తాతయ్య స్పందించి హాస్పటల్ వారితో మాట్లాడి వైద్యానికి సరిపడా ఎస్టిమేషన్ వేయించి వెంటనే దానిని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వద్దకు తీసుకొని వెళ్లి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ముందస్తు వైద్య ఖర్చుల నిమిత్తం ఎల్ఓసి రూ 5,50,000 మంజూరు చేయించారు. సోమవారం వారికుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే ఎల్ఓసీని అందజేశారు. పరిస్థితిని అర్థం చేసుకొని కార్తీక్ వైద్యానికి రూ 5,50,000 మంజూరు చేయించిన ఎమ్మెల్యేతాతయ్యకు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు బాధిత కుటుంబ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

### పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓట్లకు

# నమోదు చేసుకోండి

**ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య**

**జగ్గయ్యపేట నవంబర్04సూర్య న్యూస్** పట్టణంలోని మెప్మా ఆఫీసులో ఎమ్మెల్సీ ఎన్నికలు ఓటు హక్కు ఎలా నమోదు చేయించాలి అనే దానిపై సోమవారం అవగాహన సదస్సు



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కృష్ణ - గుంటూరు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటు హక్కు నమోదు గడువు ఈనెల 6 వ తేదీ వరకు మాత్రమేనని అర్హులైన పట్టభద్రులంతా తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు. ఫారం 18 పూర్తి చేయడంతో పాటు డిగ్రీ ప్రొవిజినల్ సర్టిఫికేట్ జిరాక్స్ కాపీ పై గజిటెడ్ అధికారితో సంతకం చేయించి జతపరచాలన్నారు. అలాగే ఆధార్, ఓటర్ కార్డు జిరాక్స్ కాపీలను కూడా జత చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు,పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, జిల్లా సమైక్య సెక్రటరీ షేక్ నజీమున్, తెలుగుదేశం పార్టీ నాయకులు గెల్లా వైకుంఠేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్డ్ఇండియా చిరుచేదోడు

**దేవరపల్లి నవంబర్ 04సూర్య న్యూస్** మండల పరిధిలో ని యర్నగూడెం గ్రామానికి చెందిన బలే శేఖర్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో పార్డ్ఇండియా వ్యవస్థాపకులు బేతాళ




వీరాస్వామి సూచన మేరకు సంస్థ సభ్యులు 25కిలోల బియ్యం బస్తాను శేఖర్ కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో పార్డ్ సంస్థ సభ్యులు ధూళి పూడి రవీంద్ర, సోమశెట్టి, వెంకటరావు, వైద్యులు సత్యనారాయణ, కొంపల్లి బాబూరావు, బేతాల దుర్గాభవాని, గాలింకి, హేమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

### మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి

# టిపిఈటిఎఫ్ వారి ఆర్థిక సహాయం

**బూర్గంపాడు నవంబర్ 04 సూర్య న్యూస్:** బూర్గంపాడు మండలం, సారపాక గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన ప్రైవేటు ఎలక్ట్రికల్ కార్మికుడు బిసై సురేష్ కుటుంబానికి మండల టిపిఈటిఎఫ్ కార్మికులు విరాళాలు సేకరించి 35 వేల రూపాయలను జిల్లా అధ్యక్షులు చుక్క సుధాకర్,జిల్లా ప్రధాన కార్యదర్శి కదారి బాబ్జి చేతుల మీదుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ సభ్యులందరూ ప్రతినెలా తప్పనిసరిగా యూనియన్ మీటింగ్ కు హాజరు కావాలని , ప్రతి ఒక్క సభ్యుడు కూడా హెల్త్ కార్డ్స్ తీసుకోవాలని హెల్త్ కార్డ్స్ పొందడం ద్వారా చాలా ఉపయోగాలు చేకూరుతాయని,. అవన్నీ మనకు చేరాలి అంటే యూనియన్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని అందుకని ప్రతి సభ్యుడు కూడా ప్రతి నెల జరిగే సర్వసభ్య సమావేశానికి తప్పక హాజరుకావాలని అలా రాని సభ్యులను యూనియన్ నుంచి




తొలగించడం జరుగుతుందని అన్నారు. అనంతరం బూర్గంపాడు మండలం ఉపాధ్యక్షులు రజాక్ మాట్లాడుతూ సభ్యులందరూ తప్పనిసరిగా సభ్యత్వం పొందాలని అలా పొందడం ద్వారా మాత్రమే యూనియన్ ముందుకు తీసుకు వెళ్లడానికి వీలవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిఈటిఎఫ్ బూర్గంపాడు మండల అధ్యక్షులు కదారి కృష్ణ, కార్యదర్శి ఆకుల రఘు, కోశాధికారి తామరపల్లి పాండు, సహాయ కార్యదర్శులు దార దినేష్,కదారి బాబ్జి కార్యవర్గ సభ్యులు జానీ మోతిలాల్, మహేష్,హనుమంతరావు, చైతన్య, రాజు మరియు లక్ష్మి ఎలక్ట్రికల్స్%ు% ప్లంబింగ్స్ షాప్ ఓనర్ అమిత్, జగదాంబ ఎలక్ట్రికల్స్ అండ్ ప్లంబింగ్స్ షాపు ఓనర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఇత్తడికి పుత్తడి పూత..!

**తాకట్టు పెట్టి కోట్లు కొల్లగొడుతున్న కేటుగాళ్ళు...సహకరిస్తున్న ప్రవేట్ బ్యాంక్ మేనేజర్లు..!...ఆడిట్ లో బయట పడిన అసలు రంగు..!**

**బయటకు పొక్కకుండా నోట్లతో నోటికి తాళం..!...నౌకరి కాపాడుకునేందుకు తంటాలు**

**మణుగూరు నవంబర్ 04 సూర్య న్యూస్:** సులువుగా కోట్లు సంపాదించాలనే శతకోటి ఆలోచనలలో ఆనంతకోటి ఉపాయాలు. టెక్నాలజీ పెరుగుతున్నా.. దానికి తగ్గట్టుగానే మెలకువలు తెలిసిన కొంతమంది దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దేందుకు పన్నాగానికి పూనాదులు వేస్తున్నారు. పనిచేసే చోట ఇతరుల చేత మోసాలకు పాల్పడితే అడిగే వారు ఎవరూ.? అడిగితే ఇతరులపై నెట్టే ప్రయత్నాలు చేస్తూ దొరికిపోయే వారు మరికొందరూ.? ఇంటి దొంగను ఈశ్వరుడైన కనిపెట్టలేరు అన్న చందంగా కొంతమంది మోసాలకు ఆజ్యం పోస్తూ తిన్నంటి వాసాలు లెక్కపెడుతున్నారు. నకిలీ బంగారంతో కోట్లు సంపాదించాలనే ఆలోచనతో ఇత్తడి వస్తువులకు పుత్తడి పూత పూసిన నకిలీ వాటికి గోల్డ్ లోన్లు ఇస్తూ తిలా పాపం తలపిడికెడు అన్న చందంగా పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రవేట్ బ్యాంక్ మేనేజర్లు ఈ మోసాలకు పాల్పడుతున్నారు. ఏదైనా అత్యవసరం వచ్చినప్పుడు వీలైనంతా త్వరగా రుణం పొందాలంటే బంగారం కుదువ పెట్టడమే సరైన మార్గం. మనం తీసుకెళ్లిన బంగారంపై బ్యాంక్ అధికారులు, గోల్డ్ అప్రైజర్ తో అన్నిపరీక్షలు నిర్వహించిన అనంతరం అసలైనదేనా? నకిలీదా? అని నిర్ధారించుకున్న తర్వాతే రుణం మంజూరు చేస్తారు. అలాంటిది ఎటువంటి పరీక్షలు నిర్వహించకుండా నకిలీ బంగారం (కడియాలు) పెట్టి వివిధ ప్రవేట్ బ్యాంకుల్లో రూ.3 కోట్లు కాజేసిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలంలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటనను బయటకు పొక్కకుండా లో లోపల మంతనాలు చేస్తున్నట్లు తెలుస్తోంది.

**నకిలీ గోల్డ్ స్కామ్:-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం లో ప్రత్యేకంగా గోల్డ్ లోన్లు ఇచ్చే ప్రవేట్ బ్యాంక్ లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. అలాంటి బ్యాంకుల్లో నకిలీ బంగారం (కడియాలు) స్కాం వెలుగులోకి వచ్చింది. మణుగూరు మండలానికి చెందిన వ్యక్తి మొత్తంగా నకిలీ బంగారం కడియాలు పెట్టి ఒక్కొక్క బ్యాంక్ లో కోటి చొప్పున మూడు బ్యాంక్ ల్లో మూడు కోట్లు గోల్డ్ లోన్ తీసుకున్నాడు.




గోల్డ్ లోన్ తీసుకున్న వ్యక్తి సంవత్సరాలు గడుస్తున్నా వడ్డీ కట్టడం లేదు. వాటిని విడిపించుకునేందుకు రావడం లేదు. వాటిని రెన్యూవల్ కూడా చేయించడం లేదు. అనుమానం వచ్చి పై స్థాయి అధికారులు బ్యాంక్ ఆడిటింగ్ లో భాగంగా తనిఖీలు నిర్వహించగా అసలు విషయం బయటపడింది. ఈ విషయం బయటకు పొక్కకుండా విశ్వప్రయత్నాలు చేసినట్లు తెలుస్తోంది. విషయం తెలిసిన వారికి బయటకు చెప్పకుండా నోట్ల కట్టలతో నోరు నొక్కేసినట్లు సమాచారం.

**నౌకరి కాపాడుకునేందుకు ప్రయత్నాలు..!**

నకిలీ బంగారంతో (మొత్తం కడియాలు)రుణం తీసుకున్న వ్యక్తితో బ్యాంక్ మేనేజర్లు ఒప్పందం చేసుకొన్నట్లు పలువురు ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు. ఆడిట్ లో నకిలీ బంగారం అని తెలియడంతో ఏమీ తెలియనట్లు బ్యాంక్ మేనేజర్లు ఆశ్చర్యానికి గురయ్యారు. చూసేవారికి మాత్రం మొత్తం కడియాలు పెడుతున్నపుడు వాటిని క్షుణంగా పరీక్షించి రుణం ఇస్తారాని, ఇలాంటి విషయాలు బ్యాంక్ మేనేజర్లకు తెలియదా.? అంటూ పలువురు చర్చించుకుంటున్నారు.



బయటికి తెలిస్తే మా నౌకరి పోతుందని ముందస్తుగా బ్యాంక్ మేనేజర్లు నకిలీ కేటుగాడి పై కేసులు పెట్టి పోలీసు అధికారిని ప్రతిమిలాడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసి నకిలీ బంగారం తాకట్టు పెట్టిన కేటుగాడిపై కేసు నమోదు చేసి ఇంకా నకిలీ బంగారంతో ఎక్కడెక్కడ బ్యాంక్ లో పెట్టి రుణం తీసుకున్నాడో దర్యాప్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో వైపు ఈ వ్యవహారం బయటపడటంతో ఇప్పటివరకు వివిధ ప్రవేట్ గోల్డ్ బ్యాంక్ లలో తమ గోల్డ్ ని తనకపెట్టి రుణం తీసుకున్న వినియోగదారులల్లో అలజడి మొదలైంది. తమ బంగారం ఆయా సంస్థల్లో భద్రంగా ఉందా.? లేదా.! అంటూ తెలుసుకునేందుకు ఆ ప్రవేట్ గోల్డ్ బ్యాంకుల ముందు వినియోగదారులు క్యూ కడుతున్నారు. ఇప్పటికైనా మండల కేంద్రంలో జరిగిన నకిలీ బంగారం వ్యవహారం పై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి నిజాలను వెలుగులోకి తీసుకురావాలని వినియోగదారుల కోరుతున్నారు.

---

## 6న సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

# కప్పట్రాళ్ల కు రాక

**కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు యురేనియం ప్రతిపాదిత ప్రాంత పరిశీలన పర్యటన నిమిత్తం**

**దేవనకొండ నవంబర్ 04 సూర్య న్యూస్** కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ లో యురేనియం త్రవ్వకాల ప్రతిపాదిత ప్రాంత పరిశీలన నిమిత్తం ఈనెల 6న సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణ పర్యటించనున్నట్లు సీపీఐ మండల ప్రధాన కార్యదర్శి ఎమ్.నరసరావు ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా సోమవారం పాత్రికేయులతో మాట్లాడుతూ మండల పరిధిలోని కప్పట్రాళ్ల రిజర్వ్ ఫారెస్ట్ నందు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో యురేనియం త్రవ్వకాలకు కేంద్రం 68 బోర్లకు అనుమతులు ఇవ్వడం వలన పరిసర 20 గ్రామాల ప్రజలు తీవ్ర స్థాయిలో ఆందోళన చెందుతున్నారు. ప్రజలకు,పంట పొలాలకు, జీవరాశులకు తీవ్ర నష్టం కలిగించే దుస్థితి ఏర్పడింది. యురేనియం తవ్వకాలకు కేంద్రం ఇచ్చిన అనుమతుల రద్దుకై పాలక ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల్లో మరింత చైతన్యవంతం తీసుకురావడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పర్యటన తోడ్పడుతుందని తెలిపారు.యురేనియం వల్ల నష్టపోయే దాదాపు 20 గ్రామాల ప్రజలు,పార్టీ కార్యకర్తలు, శ్రేయోభిలాషులు పాల్గొనాలని తెలిపారు. సీపీఐ రామకృష్ణ గారితో పాటు కప్పట్రాళ్ల పర్యటనలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు పి.రామచంద్రయ్య,సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య,జిల్లా కార్యవర్గ సభ్యులు కె.మద్దిలేటిశెట్టి లు కూడా పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.



## యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా రాజకీయాలకతీతంగా

# ఐక్య కార్యాచరణ చేపడుదాం:సిపిఎం

**దేవనకొండ నవంబర్ 04సూర్య న్యూస్** మండల ప్రజానీకం జీవనానికి ముప్పు కలిగించే యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా అన్ని వర్గాలు కలిసి ఐక్య కార్యాచరణకు చేపట్టాలని తద్వారా సమస్య పరిష్కారం కోసం పోరాటం మరింత ఉధృతమయ్యే అవకాశం ఉందని సిపిఎం జిల్లా బి వీర శేఖర్ నాయకులు పేర్కొన్నారు. సోమవారం నాడు స్థానిక సిఐటియు కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ యురేనియం తవ్వకాలు అత్యంత ప్రమాదకరంగా తయారయ్యే అవకాశం ఉందని ఈ నేపథ్యంలోనే ఇప్పటికే మండల ప్రజానీకం తమ తమ స్థాయిలో తీవ్ర ఆందోళన చెందుతూ ఉద్యమ బాట పట్టారని అదేవిధంగా రాజకీయ పార్టీలు విడివిడిగా ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టాయని సమస్య పరిష్కారం కోసం మండల ప్రజానీకం ఐక్యత కోసం ఈ భారీ ముప్పు నుండి మండల ప్రజల తరఫున నిలబడ్డానికి రాజకీయాల కతీతంగా రాజకీయ పార్టీలు ప్రజాసంఘాలు యువజన విద్యార్థులు మహిళలు ఇతర పౌర సమాజం ఐక్యంగా ఉద్యమించే దానికి చొరవ చూపాలని ఐక్య ఉద్యమాలే ఈ సమస్యకు పరిష్కారం అని వారు పేర్కొన్నారు సమస్య పరిష్కారంలో రాజకీయాల్లో చూడకుండా మనం ప్రాతినిధ్యం వహించే మండల ప్రజల తరఫున పోరాటం చేద్దామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు అశోక్ ,యూసుఫ్ భాషా, మహబూబ్ బాషా ,బజారి, లక్ష్మిరెడ్డి, శ్రీనివాసులు, సుధాకర్, వీరేంద్ర ,రవి, లోకయ్య, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గుంత రామలింగేశ్వర స్వామి

# ఆలయంలో అన్నదానం

**గుంతకల్లు నవంబర్ 04 సూర్య న్యూస్ :** పట్టణంలోని పాత గుత్తి రోడ్డులో వెలసిన శ్రీ గుంత రామలింగేశ్వర స్వామి ఆలయం లో కార్తీకమాస ఉత్సవాలు అంగ రంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా తొలి సోమవారం కావడంతో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పట్టణానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో హాజర య్యారు. అలాగే కార్తీక మాసం ముగిసే వరకు ప్రతి సోమవారం మధ్యాహ్నం ఆలయంలో అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు ఏ. తిప్పన్న, అధ్యక్ష కార్యదర్శులు అరికెర జీవన్, వీరన్న, ఉపాధ్యక్షుడు పవన్, జాయింట్ సెక్రటరీ కే.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.






## మంత్రులను సన్మానించిన

# ఈడిగ సంఘం నాయకులు

**గోరంట్ల నవంబర్ 04 సూర్య న్యూస్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రాష్ట్ర బీసీ సంక్షేమ చేనేత జౌళి శాఖ మంత్రి సవితమ్మ ను సోమవారం పెనుగొండ నియోజకవర్గ ఈడిగ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. శ్రీ సత్య సాయి జిల్లాకి ఇన్చార్జి మంత్రిగా ప్రకటించడంతో జిల్లా పర్యటనకు మొట్టమొదటిసారిగా ఇంచార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్ విచ్చేయడంతో ఆయనకు మంత్రి సవితమ్మ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మంత్రిని కలిసిన పెనుగొండ నియోజకవర్గ ఈడిగ సంఘం నాయకులు పుష్పగుచ్ఛం అందజేసి దుశ్శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ఈడిగ సంఘం సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ నియోజకవర్గ ఈడీగ సంఘం నాయకులు బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి గిరిధర్ గౌడ్, ఐ టిడిపి కార్యదర్శి రొద్దం పవన్,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు హరీష్ , ఐ టీడీపీ శ్రీ శైలం శ్రీనివాసులు,గోపి ,టిడిపి ఈడిగ సాధికారిక డైరెక్టర్ వాన వోలు మహేష్,శేషాపురం సీన,కంచిసముద్రం హరి, వానవోలు చిన్న నాగప్ప,శేషపురం అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.



## దేవనకొండ మండలంను...

# కరువు మండలంగా ప్రకటించాలి

**సిపిఎం జిల్లా నాయకులు బి.వీర శేఖర్**

**దేవనకొండ నవంబర్ 04 సూర్య న్యూస్** ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో మండలంలో తీవ్ర నష్టం జరిగిందని మండలం ను వెంటనే కరువు



మండలం గా ప్రకటించి రైతాంగాన్ని ఆదుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీర శేఖర్ డిమాండ్ చేశారు.సోమవారు తాసిల్దార్ కార్యాలయంలో సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టి తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు యూసఫ్ బాషా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వీరశేఖర్ మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని ప్రభుత్వం సాంకేతిక లెక్కల ఆధారంగా చేసుకుని మండలంలో కరువు లేదని ప్రకటిస్తుందని మండలంలోని పైతట్టు గ్రామాల కప్పట్రాళ్ల తెర్నేకల్లు కోటకొండ గుండ్లకొండ బంటుపల్లి బేతపల్లి గుడిమిర్లాల్ల జిల్లెడుబుదుకుల కరివేముల పాలకుర్తి నెల్లిబండ తదితర గ్రామాల్లో వేరుశనగ పంట ఆముదము పత్తి పంటకు బాగా నష్టం జరిగిందని ప్రభుత్వం వాస్తవాలను గ్రహించి వెంటనే కరువు మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు మండలంలో పదివేల ఎకరాలకు పైగా వేరుశనగ 14 వేలకు పైగా పత్తి మూడు వేల రూపాయల ఆముదం సాగు చేశారని సదరు పంటల్లో రైతాంగం కు తీవ్ర నష్టం వాటిల్లిందని కరువు మండలంగా ప్రకటించి మండల రైతులను ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు మహబూబ్ బాషా, అశోక్, బజారి, లక్ష్మి రెడ్డి,శ్రీనివాసులు,వీరేంద్ర,సుధాకర్, రవీంద్ర, ఏలియా, లోకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆకలి కడుపులు నింపాలనే సంకల్పంతో

# ముందుకు వెళ్తున్న-శ్రీరామ్ ఫౌండేషన్

**రాయదుర్గం నవంబర్ 04 సూర్య న్యూస్** నిరుపేదల ఆకలి తీర్చడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని శ్రీరామ్ ఫౌండేషన్ నిర్వాహకులు అనుష పేర్కొన్నారు. ఆదివారం శ్రీరామ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరోగ్య ల్యాబ్ కుటుంబ సభ్యుల సహకారంతో రాయదుర్గం శ్రీ రామకృష్ణ వృద్ధాశ్రమంలో ఆదివారం ఉదయం అల్పాహారం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సంస్థ సభ్యులు మాట్లాడుతూ సందర్భం అంటూ ఏమి లేకపోయిన వృద్ధాశ్రమం వృద్ధులతో సంతోషంగా గడపాలని రాయదుర్గం పట్టణం ఆరోగ్యాల్యాబ్ ప్రదీప్ కుటుంబ సభ్యులు మా సంస్థ సభ్యులను సంప్రదించి ఈ మహోన్నతమైన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రదీప్, ప్రభావతి, దేవరాజు, అనూష, హంస, అంజి తదితరులు పాల్గొన్నారు.



## నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో ఉండండి: బండికిష్టప్ప

**రాయదుర్గం నవంబర్ 04 సూర్య న్యూస్** నూతన వధూవరులను వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆశీర్వదించారు.ఆదివారం రాయదుర్గం పట్టణంలోని రవీంద్రనాథ్ రెడ్డి,వేమారెడ్డి ల ఆహ్వానం మేరకు నేషనల్ కన్వెన్షన్ హాల్ లో జరిగిన రూపాంబిక నవీన్ కుమార్ రెడ్డి వివాహ వేడుకల్లో పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు.అనంతరం యాదవుల సరోజ ఆహ్వానం మేరకు చిందనూరు ఫంక్షన్ హాల్ లో జరిగిన అశ్విని, అనిల్ కుమార్ ల వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులకు తన అత్యంతులు అందించారు. ఎలాంటి పొర పొచ్చలు లేకుండా మీ వివాహ బంధం సుఖంగా వుండాలని సూచించారు.ఆయన వధూవరులకు ఆశీస్సులతో తెలిపారు.ఈ వేడుకల్లో సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, మిత్రుడు గొల్లనాగరాజు పాల్గొన్నారు.




# రాబోయే ఐదేళ్లలో రాష్ట్రం పారిశ్రామికంగా అభివృద్ధి చెందబోతుంది

**:ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)**

**విజయవాడ నవంబర్ 04 సూర్య న్యూస్** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కార్యదక్షత తో రాబోయే ఐదేళ్ల కాలంలో రాష్ట్రం పారిశ్రామికంగా ఎంతో అభివృద్ధి సాధించనుంది. అమరావతి రాజధాని ప్రాంతంలోనే కాదు రాష్ట్రంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఆటో మొబైల్ ఇండస్ట్రీ నుంచి టూరిజం వరకు అనేక పరిశ్రమలు రాబోతున్నాయి. భవిష్యత్తులో చార్టెడ్ ఎకౌంటెట్స్ అవసరం చాలా వుందని విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ అన్నారు. గవర్నర్ పేట లోని ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచ్ నందు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ట్రైనింగ్ (ఐ.టి.టి ల్యాబ్స్) కంప్యూటర్ ల్యాబ్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపి కేశినేని శివనాథ్ ఐ.టి.టి ల్యాబ్స్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపి కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ట్యాక్స్ పేయర్స్ తో ప్రభుత్వానికి ట్యాక్స్ చెల్లించే విధంగా బాధ్యత తీసుకున్న చార్టెడ్ ఎకౌంటెట్స్ సమాజానికి ఎంతో సేవ చేస్తున్నారని



కొనియాడారు. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన ఈ సంస్థలోని సభ్యులు కూడా త్వరలో తిరిగి వచ్చే పరిస్థితులు రానున్నాయన్నారు. రాష్ట్రంలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు పెద్ద పెద్ద పరిశ్రమలు ముందుకు రానున్నట్లు తెలిపారు. రాబోయే కాలంలో చార్టెడ్ ఎకౌంటెట్స్ కి మంచి డిమాండ్ వుండనుందన్నారు. సీఎం చంద్రబాబు ఇచ్చిన ఒక కుటుంబంలో ఒక ఎంటర్ ప్రెన్యూర్ నినాదం లక్ష్యంగా చేసుకుని ఎన్టీఆర్ జిల్లాలో ఏడాది పదివేల ఎమ్.ఎస్.ఎమ్.ఈ లకు ప్రోత్సాహం అందించాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఎంటర్ ప్రెన్యూర్ కావాలనుకునే వారిలో చాలా మంది నిరక్షర్యాసులు వారికి ఆన్ లైన్ లో అప్లికేషన్ పూర్తి చేయటం రాదు. అలాంటి వారికి వాలంటరీగా సర్వీస్ చేసేందుకు ఈ సంస్థ సహకారం కావాలని కోరారు. ఎన్టీఆర్ జిల్లాలో ఎక్కువ మంది ప్రజలను ఎంటర్ ప్రెన్యూర్స్ గా తయారు చేసే విషయంలో అందరం కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎమ్.ఎస్. బేగ్, ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ కోశాధికారి దండమూడి శ్రీనివాస్, అర్బన్ మైనార్టీ సెల్ మాజీ అధ్యక్షుడు ఎమ్.డి.ఇర్ఫాన్, ది ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టెడ్ అకౌంట్స్ ఆఫ్ ఇండియా విజయవాడ బ్రాంచ్ చైర్మన్ సిఏ ఎస్.నెట్ట రవికిషోర్, వైస్ చైర్మన్ సిఏ కె.నారాయణ, మాజీ చైర్మన్ అక్కయ్య నాయుడు, మాజీ చైర్మన్ సిఏ వి.నరేంద్రబాబు, మాజీ చైర్మన్ సిఏ జి.శ్రీనివాస రావు, మాజీ చైర్మన్ సిఏ కె.పూర్ణ చంద్రరావు,సెక్రటరీ సిఏ యు.జయంత్, ఎస్.ఐ.సి.ఎ.ఎస్.ఎ చైర్మన్ సిఏ వి.పవన్ కుమార్, సిఏ పర్వేజ్, పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## పంట నష్ట పరిహార డబ్బులు
# తక్షణమే చెల్లించాలి

సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు

**మహబూబాబాద్ నవంబర్ 04 సూర్య న్యూస్:** అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా పంట



నష్టపరిహారం డబ్బులను తక్షణమే రైతులకు చెల్లించాలని సిపిఎం మండల కార్యదర్శి నంబూరి మధు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పంట నష్టపోయిన రైతుల ఖాతాల్లో నేరుగా డబ్బులు జమ చేశామని అక్టోబర్ నెలలో ప్రకటించిన నేటి వరకు పంట నష్టపోయిన రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ మంత్రి దసరా పండుగ రోజు రైతుల ఖాతాలోకి డబ్బులు జమ అయ్యాయని ప్రకటించి, నేటి వరకు కూడా రైతులకు డబ్బులు అందకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ పాలనకు దాష్టికంగా కనబడుతుందని ఆయన విమర్శించారు. పంట నష్టపోయిన రైతులకు అరా కొరగా డబ్బులు వేసి చేతులు దులుపుకుందామని ప్రభుత్వం ఆలోచిస్తుందని అందువల్లనే మండలంలో 20 శాతం మంది రైతులకు కూడా పంట నష్టపోయిన డబ్బులు అందలేదని ఆయన అన్నారు..రైతులు సంబంధిత అధికారులను పంట నష్టపరిహార డబ్బుల గురించి అడిగగా డబ్బులు పడతాయని సమాధానం ఇస్తున్నారు తప్ప వెంటనే నష్టపరిహార డబ్బులు రైతులకు అందడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా మండలంలో నష్టపోయిన రైతుల ఖాతాల్లో పంట నష్టపరిహార డబ్బులు జమ అయ్యే విధంగా సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ఆయన కోరారు.

## టిడిపి సభ్యత్వ కార్యక్రమాన్ని
# విజయవంతం చేద్దాం

జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెంరఘురామ్

**జగ్గయ్యపేట నవంబర్04 సూర్యన్యూస్** టీడీపీ సభ్యత్వ నమోదు కోసం టీడీపీ నాయకులు ,కార్యకర్తలు అంకిత భావంతో పనిచేయాలని ఎన్టీఆర్ జిల్లా టీడీపీ అధ్యక్షుడు నెట్టెం



రఘురామ్ అన్నారు. సోమవారం జగ్గయ్యపేట పట్టణంలోని తన నివాసంలో నూజివీడు నియోజకవర్గ రాష్ట్ర పరిశీలకుడు గింజుపల్లి రమేష్,ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి షేక్ అన్వర్ తెలుగుదేశం నాయకులు సూర్యదేవరవెంకట లక్ష్మీ నరసింహారావు (బుజ్జి)లకు డిజిటల్ సభ్యత్వాలను రఘురామ్ అందజేశారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లాలో మరియు జగ్గయ్యపేట నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పెద్ద ఎత్తున జరుగుతోందని అన్ని వర్గాల ప్రజలు ఈ సభ్యత్వ కార్యక్రమంలో పాలుపంచు కుంటున్నారని కేవలం ఎనిమిది రోజుల్లోనే 10 లక్షల సభ్యత్వాలు రాష్ట్రవ్యాప్తంగా నమోదయ్యాయని అన్నారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ఐదు లక్షల ప్రమాద బీమా మరియు విద్య వైద్యం ఉపాధి అవకాశాలను తెలుగుదేశం కార్యకర్తలకు అందిస్తుందని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పాలసముద్రం భూ నిర్వాసితుల
# చలో విజయవాడ కార్యక్రమం

**గోరంట్ల నవంబర్ 04 సూర్య న్యూస్** మండల పరిధిలోగల పాలసముద్రం గ్రామంలో గల నాసన్, బెల్ భూ నిర్వాసితులు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇవ్వాలని ఆర్ అండ్ ఆర్



కమిషనరేట్ విజయవాడ వద్ద నేడు మంగళ వారం జరిగే ధర్నాలో పాల్గొనడానికి జిల్లాలోని పాలసముద్రం, చిన్న బాబయ్య పల్లి, కావేటి నాగేపల్లి గ్రామాల నుండి నిర్వాసితులు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో తరలి వెళ్లినట్లు తెలిపారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ పై గ్రామాల నిర్వాసితులు గత మూడు సంవత్సరాల నుండి 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పునరావాసం కల్పించాలని అనేక నిరసనలు పోరాటాలు జిల్లాలో నిర్వహించడం జరిగిందన్నారు, అధికారులు పరిష్కారం చేయకుండా కాలయాపన చేస్తూ సంబంధం లేని వ్యక్తులు అధికారులు వివక్ష చూపించి చేతులు దులుపుకుంటున్నారన్నారు, భూములు ఇచ్చి అభివృద్ధికి సహకరించిన పేద రైతులని నట్టేట ముంచి రోడ్డు పాలు చేశారన్నారు, గత్యంతరం లేక పరిష్కారం కోసం నిర్వాసితులు అందరూ ఆర్ అండ్ ఆర్ కమిషనర్ విజయవాడ వద్ద ధర్నాకు వెళ్తున్నారని అక్కడ జరిగే పరిణామాలకు అధికారులు బాధ్యత వహించాలని అధికారులకు హెచ్చరించారు, అదేవిధంగా సంఘం జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటలు చెప్పడం కాకుండా నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ఇచ్చి చిత్తశుద్ధిని నిరూపించుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కోశాధికారి సాకే వెంకటేశులు , కమిటీ సభ్యులు స్వర్ణలత , నారాయణ , కృష్ణమూర్తి , భవన నిర్మాణ కార్మిక సంఘం నియోజకవర్గ కన్వీనర్ కొండా వెంకటేశులు , భూ నిర్వాసితులు వెంకట లక్ష్మమ్మ ,అప్పమ్మ,వెంకట్రామిరెడ్డి ,నారాయణ , ఆంజనేయులు ,వెంకటరాముడు ,రమీజాబీ , గంగమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.

## 21వ అఖిలభారత పశుగణన ఆంధ్ర ప్రదేశ్

**విడవలూరు నవంబర్ 04 సూర్య న్యూస్ :** మండల పరిధిలో ని వావిళ్ళ గ్రామ దంపూర్ గ్రామంలో అఖిలభారత పశుగణ కార్యక్రమం లో భాగంగా ఇంటింటికి వెళ్లి దాని



గురించి వివరిస్తూ అలాగే కోళ్లను, కుక్కలను, పశువులనుసర్వే చేశారు. వాటి రకాల గురించి ఎటువంటి జబ్బులు వస్తే ప్రథమ చికిత్స చేయాలో వివరించారు. వాటిలో ఎటువంటి రకాలు ఉంటాయో ఎలా చర్యలు తీసుకోవాలో ఏ హెచ్ ఏ సిబ్బంది శ్రీనివాసులు, ప్రసాద్ పాల్గొని ఈ సర్వే నిర్వహించారు.

# కరాటే విజేతలకు బహుమతుల పంపిణీ

## కరాటే ఆత్మ స్థైర్యం పెంచుతుంది: మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి

**నంద్యాల టౌన్ నవంబర్ 04 సూర్య న్యూస్** నంద్యాల జిల్లా జీత్ కునే డో కరాటే సంఘం ఆధ్వర్యంలో,జిల్లా సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి కరాటే పోటీల ముగింపు ఉత్సవం లో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి





చైర్మన్, మాజీ వైస్ చాన్సలర్ డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి,రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, నంద్యాల ఐ ఎం ఎ అధ్యక్షులు డాక్టర్ మధుసూదన రావు,క్రీడా భారతి నంద్యాల జిల్లా అధ్యక్షులు, శాంతినికేతన్ విద్యా సంస్థల అధినేత సుధాకర్ అతిథులుగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లా కరాటే సంఘం కార్యదర్శి బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీలలో జిల్లా నలుమూలల నుండి క్రీడాకారులు పాల్గొన్నారు. కటాస్, కుమితే విభాగాలలో వివిధ వయస్సు కేటగిరీలలో పోటీలు నిర్వహించి విజేతలకు పతకాలు, ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కరాటే క్రీడ వలన బాలలలో శారీరక దారుఢ్యం, ఆత్మస్థైర్యం ఇనుమడిస్తాయని ఆత్మవిశ్వాసం మెరుగవుతుందని, క్రమశిక్షణ, ఏకాగ్రత పెరుగుతాయని తద్వారా వారు చదువులో కూడా రాణించడానికి అవకాశం ఏర్పడుతుందని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలను చదువుతోపాటు క్రీడలలో కూడా ప్రోత్సాహం అందించాలని పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు నిజాముద్దీన్, శిరిగిరి రమేష్, క్రీడా భారతి నంద్యాల జిల్లా కార్యదర్శి నిమ్మకాయల సుధాకర్, రాష్ట్ర వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఎ. పి. రెడ్డి,కరాటే మాస్టర్లు బాలకృష్ణ, నూర్ భాషా, రామకృష్ణ, జోత్స్న,నాగేంద్ర, సుబ్బు, నవీన్, భరత్, జయచంద్ర, మనీషా రెడ్డి, రమణ, జాష్టువా, అఫ్జల్,ఉదయ్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల(ఎఫ్.ఏ.సి)
# ప్రిన్సిపాల్ గా ఎవి.నరేంద్ర రాజు

**మహబూబాబాద్ నవంబర్ 04 సూర్య న్యూస్:** బయ్యారం ప్రభుత్వ జూనియర్ కళాశాల (ఎఫ్.ఏ.సి) ప్రిన్సిపాల్ గా ఎవి.నరేంద్ర రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ




సందర్భంగా వారు మాట్లాడుతూ బయ్యారంతో నాకు విడదీయరాని బంధం ఉందని తెలిపారు. మండలంలో బాలుర ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి 1993 -94 విద్యాభ్యాసం చేసి ,2006 జూనియర్ అసిస్టెంట్ గా ఉద్యోగం పొంది,2014 జూనియర్ లెక్చరర్(తెలుగు) ప్రమోషన్ పొంది, 2024 సం,,లో జనరల్ ట్రాన్స్ఫర్ లో బదిలీపై బయ్యారం జూనియర్ కళాశాలకు వచ్చినట్లు తెలిపారు.గతంలో వీరి స్థానంలో ఏ.వీరస్వామి 2024 ఆగస్టు నుండి అక్టోబర్ 31 ప్రిన్సిపాల్ గా విధులు నిర్వహించి పదవి విరమణ పొందారు.నరేంద్ర రాజు తండ్రి భీమరాజు బయ్యారం మండలంలో జెడ్పిఎస్ఎస్ నందు గ్రేడ్ 1 తెలుగు పండిట్ టీచర్ గా ఉద్యోగం చెసి, ప్రమోషన్ పొంది జూనియర్ లెక్చరర్ గా విధులు నిర్వహించారు.భీమరాజు కు విధి వక్రీకరించి రోడ్డు ప్రమాదంలో మరణించిందంతో కారుణ్య నియమకాల క్రింద ఉద్యోగం వచ్చిందని తెలిపారు. దీనితో బయ్యారంతో నాకు విడదీయరాని బంధం ఉందని తెలిపారు. నూతన(ఎఫ్.ఏ.సి)ప్రిన్సిపాల్ గా బాధ్యత లు చేపట్టిన సందర్భంగా తోటి అధ్యాపక బృందం,విద్యార్థులు అభినందించారు.

## బయ్యారం మండలంలో
# కోరం కనకయ్య పర్యటన

సింఎంఆర్ చెక్కుల పంపిణీ...పెద్ద చెరువులో చేప పిల్లలను వదిలారు

**మహబూబాబాద్ నవంబర్ 04 సూర్య న్యూస్:** బయ్యారం మండలంలో ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సోమవారం పర్యటన,పలు అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ





సందర్భంగా బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో వారి కార్యాలయంలో బాధితులకు సిఎంఆర్ చెక్కులు పంపిణీ చేశారు,అనంతరం బయ్యారం పెద్ద చెరువులో చేప పిల్లలను విడిల్చారు.కొత్తగూడెం గ్రామంలో పూనెం బిక్షం కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం బయ్యారం మండలం గీత కార్మికుల సంఘం నాయకులు ఎమ్మెల్యే కు వినతి పత్రం అందచేశారు.గీత కార్మికులు మండలంలో 200 మంది రిజిస్ట్రేషన్ చేసుకొని వృత్తి నిర్వహిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో ప్రమాదం జరిగితే ప్రభుత్వం నుండి ఎటువంటి నష్ట పరిహారం అందటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గీత కార్మికులకు సేఫ్టీ పరికరాలు ఇప్పించి ఆదుకోవాలని కోరారు.అనంతరం కొత్తపేటలో ఐకెపి ఆధ్వర్యంలో రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రంను ఈ మధ్య కాలంలో కోట్ల రూపాయలు నిరుపేదల నుండి తీసుకొని ఉడాయించిన, కైరంకొండ గణేష్, రామసహాయం జానకి ల దగ్గర నుండి డబ్బులు ఇప్పించాలని ఎమ్మెల్యే ఎదుట బాధితుల ఆవేదన వ్యక్తం చేశారు.అందరికి న్యాయం జరిగేలా చూస్తామని బాధితులకు ఎమ్మెల్యే భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో,ఇల్లందు వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ బిజ్జ వెంకటేశ్వర్లు, తహశీల్దార్ బి.విజయ,ఎంపిడిఓ విజయలక్ష్మి,ఏపిఓ నర్సింహారావు, నాయకులు తిరుమల ప్రభాకర్ రెడ్డి, భూక్యా ప్రవీణ్,వెంకటపతి, వేల్పుల శ్రీను,పగడాలశ్రీనివాస్,సత్యనారాయణ ,ఆకుల,శ్రీను, మత్స్యకారుల నాయకులు, వెలుగు సిసి అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన మంత్రికి ఘన స్వాగతం

**పాడేరు నవంబరు 04 సూర్య న్యూస్:** జిల్లా ఇంచార్జ్ మంత్రి, గిరిజన సంక్షేమ, స్త్రీశిశు సంక్షేమ శాఖ ల మంత్రి గుమ్మడి సంధ్యారాణికి ఘన స్వాగతం లభించింది.సోమవారం పాడేరు పర్యటనలో భాగంగా ముందుగా గిరిజన ఆరాధ్య దైవం మోద కొండమ్మ అమ్మవారి పాదాలు



దర్శించుకున్నారు. అమ్మవారిపాదాల వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ డాక్టర్ ఎం జె అభిషేక్ గౌడ, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్, మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్, మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి, స్థానిక నేతలు వంపూరి గంగులయ్య, ఎంపీపీ ఎస్. రత్నకుమారి, బొర్రా నాగరాజు,బొర్రా విజయ రాణి, మంత్రికి పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.

# డ్రోన్ల నిఘాతో శాండ్ మాఫియాకు చెక్

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 04 సూర్య న్యూస్ :** ఇసుకాసురులకు ఎన్టీఆర్ జిల్లా పోలీసులు అడ్డుకట్టకు సర్వసన్నద్ధమయ్యారు నందిగామ కంచికచర్ల ప్రాంతాల్లో కృష్ణానదిలో అక్రమంగా



ఇసుకను తోడి నిల్వ చేసి హైదరాబాద్కు తరలిస్తున్న ఇసుక మాఫియా ఆగడాలకు విజయవాడ పోలీస్ కమిషనర్ రాజశేఖర బాబు బ్రేక్ వేశారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెరమీదకు తీసుకువచ్చారు. డ్రోన్ లతో పహారా కు రంగం సిద్ధం చేశారు. ఇసుక క్వారీలు, ఇసుక డంపు, అక్రమ రవాణ ట్రిప్పర్లపై నిఘా పెంచారు క్షణ క్షణం ఈ అక్రమాలపై కంట్రోల్ కమాండ్ సెంటర్ నుంచి తనిఖీ చేస్తూ అధికారులను అలెర్ట్ చేసే పనిని ప్రారంభించారు. 17 చెక్‌పోస్టుల ఏర్పాటు..రాష్ట్ర ప్రభుత్వ అందిస్తున్న ఉచిత ఇసుకను సామాన్య ప్రజలకు అందకుండా దళారులు అక్రమంగా దారి మళ్లించి ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారని, అధిక ధరలకు అమ్ముతున్నారనే సమాచారంతో ఎన్టీఆర్ జిల్లా పోలీసులు అప్రమత్తం అయ్యారు. అక్రమ ఇసుక రవాణ నియంత్రణపై ఫోకస్ పెట్టారు. ఈ మేరకు టాస్క్ ఫోర్స్, ఎస్. బి, లా అండ్ ఆర్డర్ అధికారులు, సిబ్బందితో పలు ప్రత్యేక బృందాలను విజయవాడ నగర పోలీస్ కమిషనర్ ఎస్. వి. రాజ శేఖర బాబు నియమించారు. 17 చెక్ పోస్ట్ లను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఈ బృందాలతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఆధారంగా డ్రోన్ కెమెరాలతో పహారాకు రంగం సిద్ధం చేశారు.సీసీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ..స్టాక్ యార్డులు చెక్ పోస్ట్ ల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు వీటన్నిటిని కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేశారు. టిప్పర్ల జీపీఎస్ లను కమాండ్ కంట్రోల్ కు అనుసంధానం చేశారు. ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తూ సిబ్బందికి తగు సూచనలు సలహాలు అందిస్తారు. ఈ నేపథ్యంలో విజయవాడ నగర పోలీస్ కమిషనర్ స్వయంగా కమాండ్ కంట్రోల్ నుంచి పర్యవేక్షిస్తూ ఎక్కడా అక్రమంగా ఇసుక నిల్వలు లేకుండా అక్రమ రవాణ జరగని రీతిలో అధికారులకు అప్రమత్తం చేస్తున్నారు. అనధికార ఇసుక డంప్ లను నిల్వ చేసినా, అక్రమంగా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేసి చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని రాజ శేఖర బాబు హెచ్చరించారు.

# ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖరరెడ్డి

**శ్రీశైలం(దేవస్థానం) నవంబర్ 04 సూర్య న్యూస్** సోమవారం రోజున స్థానిక శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి కార్తీకమాసంలో భక్తులకు కల్పిస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. క్యూలైన్లు, విరాళాల సేకరణ కేంద్రం మొదలైన వాటిని వారు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు బుడ్డా రాజశేఖరరెడ్డి మాట్లాడుతూ క్యూలైన్లలో వెళ్ళున్న భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. సర్వదర్శనం, శీఘ్ర దర్శనం, అతిశీఘ్రదర్శనం క్యూలైన్ల ద్వారా వెళ్ళే భక్తులు సౌకర్యవంతంగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకునే విధంగా ఆయా చర్యలు చేపడుతుండాలన్నారు.



**గోసంరక్షణశాలను పరిశీలన...** బుడ్డా రాజశేఖరరెడ్డి గో సంరక్షణశాలను సోమవారం సందర్శించారు.గో సంరక్షణకై తీసుకోబడుతున్న చర్యలు, రోజువారి గ్రాస వినియోగం, గోసంరక్షణకై వినియోగించే ఔషధాల వివరాలు, విభూతితయారీ, విభూతి అమ్మకాలు మొదలైన అంశాలను పరిశీలించారు.దేవస్థాన ఇంఛార్జి కార్యనిర్వహణాధికారి ఈ. చంద్రశేఖరరెడ్డి ఆయా వివరాలను శాసనసభ్యుల వారికి వివరించారు.ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు మాట్లాడుతూ అవసరం మేరకు గోసంరక్షణ కోసమై గోశాలలో మరో షెడ్లను కూడా నిర్మించాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు.ముఖ్యంగా గోవులన్నింటికీ శాస్త్రీయ ప్రమాణాలకు అనుగుణంగా పౌష్టికమైన ఆహారాన్ని అందించాలన్నారు. ఎప్పటికప్పుడు గోవులకు తగినంత మేత, తాగునీరు అందించేందుకు అన్ని చర్యలు చేపడుతుండాలని గోశాల సిబ్బందికి సూచించారు. గోవులకు అంటువ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా వాటికి కాలానుగుణంగా టీకా మందులు వేయించాలని సిబ్బందికి సూచించారు. గోసంరక్షణకు అవసరమైన అన్ని ఔషధాలను సిద్ధంగా ఉంచు కోవాలని తెలిపారు.తరువాత గోసంరక్షణశాలలోని విభూతి తయారీ కేంద్రంలో విభూతి తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఆలయాన్ని సందర్శించే భక్తుల రద్దీకనుగుణంగా విభూతి తయారీ ఉండాలన్నారు.ఈ సందర్భంగా శాసనసభ్యుల వారి సమక్షములో ఎల్.వి. ప్రసాదరెడ్డి, మార్కాపురం వారు పలు రకాల గోవుల ఔషధాలను గో సంరక్షణశాలకు విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ వారి తండ్రిగారైన పశువైద్యులు స్వర్గీయ డా.ఎల్.వి. నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఈ గోవులకు సంబంధించిన మందులను అందజేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమములో దాత కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు.

సూర్య



# కమిషనర్ ఆదేశాలకు విలువ లేదా..?

**అధికారులు మారిన అక్రమ నిర్మాణాలు ఆగలేదు..!**

**విశాఖపట్నం/ఎన్ఏడి/నవంబర్.04 సూర్య న్యూస్** జీవీఎంసీ జోన్5,52వ వార్డ్ కరాసాలో అనాధికారిక నిర్మాణాలు జోరుగా జరుగుతున్నాయి సచివాలయం నంబరు 311, పరాసా



పెట్రోల్ బంక్ వెనుక అణాధికారిక నిర్మాణం జరిగింది ఈ నిర్మాణానికి ప్లానింగ్ అధికారులే దగ్గరుండి ప్రోత్సహించినట్టు విశ్వాసనీయ సమాచారం,ఈ నిర్మాణంపై ఫిర్యాదులు వచ్చినప్పుడు అధికారులు ఎటువంటి చలనం లేదు,సింగల్ యూనిట్ అనుమతులతో డబల్ యూనిట్ నిర్మాణం చేస్తూ ఎటువంటి సెట్ బ్యాక్ లేకుండా ఆదరపు నిర్మాణం నిర్వహించారు. జీవాలను అతిక్రమిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతూ జరిగిన ఈ నిర్మాణంలో జీవీఎంసీ కమిషనర్కి ఫిర్యాదులు ఉన్నప్పటికీని టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకోవడానికి వెనుకంజ వేస్తున్నారు అంటే నిర్మాణదారుల నుండి ఎంత ఎద్దున అక్రమంగా వసూలు చేశారన్నది స్పష్టమవుతుందని స్థానికరం వాదిస్తున్నారు. కమిషనర్ చర్యలు తీసుకోమన్న మీనమేషాలు లెక్కిస్తున్నారంటే అధికారులు అవినీతి రేటు ఎంత పెరిగిపోయిందని స్థానికులు ప్లానింగ్ అధికారులపై మండిపడుతున్నారు. ఇప్పటికైనా కమిషనర్ ఆదేశాలను అనుసరించి అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని స్థానికులు టౌన్ ప్లానింగ్ అధికారులను డిమాండ్ చేస్తున్నారు.

### ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక

# పబ్లిక్ గ్రీవెన్స్ సిస్టం కార్యక్రమం

**కొవ్వూరు నవంబర్ 04 సూర్య న్యూస్ :** చాగల్లు మండలంలో ఉన్న చాగల్లు గ్రామంలోని ఎమ్మార్వో కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార



వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం ) అనే కార్యక్రమాన్ని కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మరియు చాగల్లు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి , మాజీ ఏఎంసి చైర్మన్ ఆళ్ల హరిబాబు మరియు ఎన్డిఏ కూటమి నాయకుల అధ్యక్షతన లో ప్రారంభించారు ఈ సందర్భంగా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో భాగంగా కొవ్వూరు నియోజకవర్ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారానికి ముందడుగు వేసి ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందువల్ల ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని చాగల్లు మండల టిడిపి అధ్యక్షులు నాదెళ్ల శ్రీరామ్ చౌదరి తెలిపారు ఈ కార్యక్రమంలో చాగల్లు మండల ప్రజల అర్జీలను స్వీకరించి బాధితుల కుటుంబ బాధలను వింటూ వారికి భరోసానీ కల్పిస్తూ వాళ్ల సమస్యలకు పరిష్కారం చూపించడం జరిగింది కనుక ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్డీఏ కూటమి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సాకే గోవింద్ ని సన్మానించిన జనసేనపార్టీ నాయకుల

**పామిడి నవంబర్ 04 సూర్య న్యూస్** మండల పరిధిలో ని గజిరంపల్లి గ్రామానికి రెవెన్యూ డివిజన్ ఎస్సీ ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యులైన సాకే గోవింద్ నీ సోమవారం




జనసేన పార్టీ నాయకులు ఆధ్వర్యంలో సన్మానించారు. అనంతరం జనసేన పార్టీ నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో మన మండలానికి సంబంధించిన వ్యక్తిని ఎస్సీ ఎస్టీ మార్రెడ్డి కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నందుకు చాలా సంతోషంగా ఉందన్నారు.ఎందుకంటే ఈ మండలం నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి కుల మతాలకతీతంగా ఎక్కడ అన్యాయం జరుగుతే అక్కడ ఉండే సాకే గోవింద్ కి పదవి ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సూర్యనారాయణ, షేక్షావలి, రామాంజనేయులు,వీర ప్రతాప్, నక్కల నవీన్, ఇల్లూరి సురేష్,రవితేజ ,రాజు, రవి,బిజెపి నాయకురాలు, లక్ష్మీ దేవి, వెంకటేష్, గజరాంపల్లి ఎంపీటీసీ దివాకర్ ,రాజు,సుంకప్ప,ఓబులేసు, నారాయణ,బాలు తదితరులు పాల్గొన్నారు.

### లేపాక్షి మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు

# ఏర్పాటు చేయాలి

**హిందూపురం నవంబర్ 04 సూర్య న్యూస్** హిందూపురం నియోజకవర్గం లేపాక్షి మండల కేంద్రంలోని మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీకి చెందిన




పురం పట్టణ నాయకుడు సద్రుల్లా సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో ఫిర్యాదుల దినోత్సవం లో డిప్యూటీ తహసిల్దార్ కుమార్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. గత రెండు మూడు సంవత్సరాలుగా లేపాక్షి మండల కేంద్రంలో ట్రాఫిక్ సమస్య ఎక్కువై విపరీతమైన రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలంటే మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు వేయాలని పట్టణ నాయకుడు సదురుల్లా ఫిర్యాదు దినోత్సవం లో ఫిర్యాదు చేయడం జరిగింది. సంబంధిత అధికారులు దీనిపై చర్యలు తీసుకొని స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని గ్రామానికి చెందిన పలువురు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం పెద్దలు కానీ అధికారులు కానీ మెయిన్ రోడ్ లో స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయని పక్షంలో దశలవారీగా ఉద్యమాలు చేపడతామని సద్రుల్లా పేర్కొన్నాడు.

### జెడ్పిహెచ్ హై స్కూల్లో విద్యార్థులకు

# ఉచిత కంటి పరీక్షలు

**తాడిపత్రి నవంబర్ 04 సూర్య న్యూస్** మండల పరిధి లోని సజ్జలదిన్నె జడ్ పీ హైస్కూల్ లో తాడిపత్రి డివిజన్ జిపియంవోవో మధుసూదనరాజుజాతీయఅంధత్వనివారణ



కార్యక్రమంలోభాగంగా జిల్లా కలెక్టర్ మరియుజిల్లాసివిల్ సర్జన్ డాక్టర్ సైదన్న ఆదేశాల మేరకు విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించారు. 323 మంది విద్యార్థినీ విద్యార్థులలో 30 మంది విద్యార్థులకు కంటి అద్దాలు అవసరం ఉన్నట్లు గుర్తించారు. వారికి త్వరలో ఉచితంగా కంటి అద్దాలు అంద చేస్తామన్నారు.అవసరమైన అవసరమయిన పిల్లలకి కంటి మందులు ఉచితంగా అందచేశారు.కార్య క్రమం లో ప్రాథమిక ఉన్నత స్కూల్ ప్రధానోపాధ్యాయులు కే.లక్ష్మీ నరసింహులుగారు, సి .భాస్కర్ ,సరస్వతి తదితర ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు సిబ్బంది కార్యక్రమం లో పాల్గొన్నారు.

# అన్ని గిరిజన గ్రామాలకు రోడ్లు నిర్మిస్తాం

**రూ.46 కోట్లతో సీలేరు రోడ్డు అభివృద్ధి...రూ.1800 కోట్లతో 1300 గ్రామాలకు రోడ్లు**

**రూ.15 లక్షలతో పాడేరు వడ్డాది రోడ్డు అభివృద్ధి...గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి**







**పాడేరు నవంబరు 04 సూర్యన్యూస్:** ఏజెన్సీలో ప్రతి గిరిజన గ్రామానికి రోడ్డు నిర్మించి డోలీ మోతలను నివారిస్తామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి గుమ్మడి సంధ్యారాణి పేర్కొన్నారు. సోమవారం పాడేరు మండలంలో పర్యటించి బంగారు మెట్ట గ్రామంలో ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ ఏర్పాటు చేసిన సభలో ఆమె మాట్లాడుతూ రూ. 46 కోట్లతో సీలేరు రోడ్డును అభివృద్ధి చేస్తామని ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందని త్వరలో మళ్లీ వచ్చి సీలేరు రోడ్డు పనులను ప్రారంభిస్తానని చెప్పారు. రానున్న రెండేళ్లలో రూ.1800 కోట్లతో 1300 గ్రామాలకు రోడ్లు నిర్మిస్తామని రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు చెప్పారని అన్నారు. నాలుగవ సారి ముఖ్య మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రోజున పేదలకు మూడు గ్యాస్ సిలెండర్లు ఉచితంగా సరఫరా చేయడానికి సి. ఎం. నిర్ణయం తీసుకున్నారని అన్నారు. దీపావళి కానుకగా అర్హులైన లబ్దిదారులకు దీపం పథకం 2.0 పథకంలో ఉచిత గ్యాస్ పంపిణీని ప్రారంభించారని చెప్పారు. డ్వాక్రా సంఘాల మహిళలకు వడ్డీలేని రుణాలు అందించి మహిళల గౌరవం పెంచారని పేర్కొన్నారు. మహిళలు వ్యాపారాలు చేసి ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆంధ్ర ప్రదేశ్ అభివృద్ధికి తోడ్పాటు అందిస్తోందని స్పష్టం చేసారు. రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి సినిమాల్లో హీరో, రాష్ట్ర వ్యాప్తంగా ప్రతీ గ్రామ పంచాయితీలో గ్రామ సభలు నిర్వహించి రాజకీయాల్లో హీరోగా నిలిచారని అన్నారు. ప్రతీ మండలంలోను ఉన్నత పాఠశాలలను జూనియర్ కళాశాలలుగా అప్ గ్రేడ్ చేస్తామన్నారు. ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాల విద్యార్థులకు నేరుగా కాస్మోటిక్స్ అందించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. పిల్లలను ఉన్నతంగా చదివించాలన్నారు. విద్యార్థుల మెస్ చార్జీలను పెంచుతామని పేర్కొన్నారు. గిరిజన ప్రాంతానికి మరో 35 అంబులెన్సులు మంజూరు చేస్తామని ముఖ్య మంత్రి చెప్పారని అన్నారు. గిరిజన గ్రామాలకు సోలార్ విద్యుత్తు సదుపాయం కల్పించడానికి ప్రభుత్వం అలోచన చేస్తోందన్నారు. కాఫీతో సహా అన్ని రకాల గిరిజన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర కల్పిస్తామన్నారు.జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ మాట్లాడుతూ దీపం పథకం పేదలకు వరమని అన్నారు. 3 లక్షల రేషన్ కార్డుదారుల్లో 2.39 ??? గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని చెప్పారు. 1.47 లక్షల మందికి దీపం పథకంలో గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయన్నారు. దీపం పథకం 2.0 కింద అక్టోబరు 29 నుండి ఉచిత గ్యాస్ రిజిస్ట్రేషన్ ప్రారంభించామన్నారు. ఉచిత గ్యాస్ రిజిస్ట్రేషన్కు కంగారు పడవద్దని ఆధార్ సెంటర్లను రెట్టింపు చేస్తామన్నారు. జిల్లాలో 1300 గ్రామాలకు రోడ్లు లేవని విశాఖపట్నంలో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని వెళ్లామని చెప్పారు. మాజీ మంత్రి కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వానికి అభివృద్ధి సంక్షేమం రెండు కళ్లన్నారు. ప్రతీ ఆడ బిడ్డకు ఉచిత గ్యాస్ అందిస్తారన్నారు.పాడేరు మాజీ శాసన సభ్యురాలు గిడ్డి ఈశ్వరి మాట్లాడుతూ దీపం పథకం పెట్టిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు ఏడాదికి మూడు సిలెండర్లను సరఫరా చేస్తుందన్నారు. మహిళకు అడవివి వెళ్లి కట్టెలు తెచ్చుకుని వంటలఅ చేసే కష్టాలు తీరాయన్నారు. అనంతరం 12 మంది లబ్దిదారులకు దీపం పథకం 2.0 కింద ఉచిత గ్యాస్ సిలెండర్లను పంపిణీ చేసారు. అదేవిధంగా సుంద్రుపట్టు గ్రామం వద్ద పాడేరు వడ్డాది ప్రధాన రహదారిలో రు.15 లక్షల వ్యయంతోగుంతలు పూడ్చే పనులను మంత్రి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ, ఐటిడి ఏ పి . ఓ. వి. అభిషేక్, సబ్ కలెక్టర్ సౌర్యమన్ పటేల్, ఎంపిపి సొనారి రత్నకుమారి, సర్పంచ్ మీనాక్షి ఎంపిటిసి బానుమతి స్థానిక నేతలు వంపూరి గంగులియ్య, బొర్రా నాగరాజు, బొర్రా విజయ రాణి, దొన్ను దొర, మాజీ ఎంపిపి రమణ మూర్తి, పాంగి రాజారావు, కురసా ఉమా మహేశ్వరరావు, పాడేరు తాహశీల్దార్ వి. త్రినాధరావు నాయుడు, జిసిసి డి. ఎం.లు సింహాచలం, దేవరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా టీడీపీ సభ్యత్వాల నమోదు

**టీడీపీ శాశ్వత సభ్యత్వం స్వీకరించిన గొరిజాల సాంబశివరావు**

**సభ్యత్వం అందజేసిన మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు**

**ఎన్టీఆర్ బ్యూరో నవంబర్ 04 సూర్య న్యూస్** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గంలో శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణప్రసాదు ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం ముమ్మరంగా జరుగుతోంది.ఇబ్రహీంపట్నం మండలం మూలపాడు



గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు సొసైటీ మాజీ అధ్యక్షులు మాజీ ఎంపీటీసీ గొరిజాల సాంబశివరావు (చిన్ని) సోమవారం తెలుగుదేశం పార్టీ శాశ్వతసభ్యత్వం స్వీకరించారు మైలవరం శాసనసభ్యులు శ్రీ వసంత వెంకట కృష్ణప్రసాదు చిన్ని కి శాసన సభ్యత్వ డిజిటల్ ధ్రువీకరణను అందజేశారు. ఇందుకోసం చిన్ని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి రూ.1లక్ష సొమ్మును ఆన్ లైన్ పేమెంట్ ద్వారా చెల్లించారు. మూలపాడు గ్రామంలో సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో చిన్ని ని శాసనసభ్యులు కృష్ణప్రసాదు ప్రత్యేకంగా అభినందించారు. శాసనసభ్యులు కృష్ణప్రసాదు మాట్లాడుతూ మైలవరం నియోజకవర్గంలో విస్తృతంగా టీడీపీ సభ్యత్వాలను నమోదు చేస్తున్నారని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ మరింత బలం పుంజుకొంటోందని పేర్కొన్నారు. టీడీపీ సభ్యత్వ నమోదులో చరిత్ర సృష్టిస్తోందన్నారు. ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 8 రోజుల్లోనే 10 లక్షలకు పైగా టీడీపీ సభ్యత్వములు నమోదు అయినట్లు పేర్కొన్నారు.టీడీపీ సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5లక్షల ప్రమాద బీమా సౌకర్యం ఉంటుందన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ఆధునిక వ్యవసాయంపై రైతుల...

# అవగాహన కలిగి వుండాలి.ఏడిఏ

**వ్యవసాయ పద్ధతుల పై రైతులకు అవగాహన**

**నందవరం నవంబర్ 04 సూర్య న్యూస్** ఆధునిక వ్యవసాయంపై రైతుల అవగాహన కలిగి వుండాలని ఏడిఏ వెంకటేశ్వర్లు, ఏఓ శశిధర్ రెడ్డి అన్నారు.సోమవారం నందవరం లో మండల వ్యవసాయ



అధికారిని స్రవంతి ఆధ్వర్యంలో మండల వ్యవసాయ కేంద్రం నందు జిల్లా వనరుల కేంద్రం వారిచే రబీ పంటలలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల పై రైతుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.ఈ సంధ్బంగా వారు మాట్లాడుతూ రబీ పంటలలో ఆధునిక వ్యవసాయ పద్ధతుల పై రైతులకు శిక్షణా కార్యక్రమంను జిల్లా వనరుల కేంద్రం వారిచే ఏర్పాటు చేసి రైతులకు వివిధ పంటల యొక్క సస్యరక్షణ, ఎరువులు వాడకం పై తగు సూచనలు సలహాలు ఇవ్వటం జరిగిందని, తెలిపారు.కందిలో ప్రస్తుతం వచ్చే గూడు పురుగు, కాయ తొలుచు పురుగు, వాటి నివారణకు మొదటి స్ప్రే లో వేప నూనె 10000 పిపి ఏమ్ 2ఏమ్ ఎల్/మరియు ప్రొఫినోఫాస్, రెండవ స్ప్రే లో నోవలూర్యాన్, మూడవ స్ప్రే లో స్పైనోసాడ్ మందులను పిచికారి చేసుకోవాలని అన్నారు.అలాగే మిరప లో వైరస్ నివారణకు నీలం, పసుపు, తెలుపు జిగురు అట్టలు పెట్టుకోవాలని రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ అధికారులు వివిఏ త్రివేణి ఎంపి ఈ ఓ లు శ్రీనివాసులు, రామలక్ష్మి సిబ్బంది, మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడల్లో యువతకి అండగా మ్యాక్

**కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి**



**నెల్లూరు నవంబర్ 04 సూర్య న్యూస్** జిల్లాలో యువతకు క్రీడా ప్రోత్సాహం లో మ్యాక్ అండగా నిలవాలని తెలుగు దేశం రాష్ట్ర నేత కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి పిలుపునిచ్చారు. నెల్లూరు లోని చిల్డ్రన్ పార్క్ సమీపంలో పుత్తూరు సాయి ఆధునిక క్రీడా పరికరాలతో ఏర్పాటు చేసిన మ్యాక్ దుకాణం ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా మ్యాక్ యజమాని సాయి ని అభినందిస్తూ ఇలాంటి పరికరాలు నెల్లూరు వాసులకు అందుబాటులోకి తేవడం అభినందనీయమని హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మ్యాక్ యజమాని సాయి మాట్లాడుతూ ఇకనుంచి క్రీడాకారులు నాణ్యత కలిగిన పరికరాల కోసం దూర నగరాలకు పోవాల్సిన అవసరం లేదని ,అక్కడి ధరలకే ఇక్కడ అందిస్తున్నాం అని తెలిపారు. పలువురు ప్రముఖుల ఆశీస్సుల తో ప్రారంభం అయిన మ్యాక్ కు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి ఆశీస్సులు పంపారు. పుత్తూరు జగ్గాచారి నేతృత్వంలో అతిధులను అభినందించారు.

# గ్రామాలకు అత్యవసరమైన ఐదు అంశాలపై దృష్టి సారించండి

**జిల్లా ఇంచార్జ్ మంత్రి గుమ్మడి సంద్యారాణి**

**పాడేరు నవంబర్ 04 సూర్య న్యూస్:** గ్రామాలలో ప్రజలకు నిత్యావసరాలైన త్రాగు నీరు, సాగు నీరు, విద్య, వైద్యం, రహదారుల ఏర్పాటుపై జిల్లా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని రాష్ట్ర మహిళా శిశు సంక్షేమం, గిరిజన సంక్షేమ శాఖామాత్యులు మరియు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు గుమ్మడి సంద్యారాణి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సమీక్షలో మంత్రివర్యులు మాట్లాడుతూ, జిల్లా అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని కోరారు. మన జిల్లాలో ఉన్న మూడు ఐటిడిఎల పరిధిలో ఉన్న ప్రాజెక్ట్ అధికారులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజా సమస్యలను ముఖ్యంగా నీటి వనరులు నీటి సమస్యలను గుర్తించి పరిష్కార చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ జె. సుభద్ర మాట్లాడుతూ ఆసుపత్రులలో డాక్టర్లను నియమించినప్పటికీ వారు ఉండటానికి ఇష్టపడటం లేదని, వారికి వసతి సౌకర్యాలు లేవని, అదనంగా కొత్త అంబులెన్సులను కేటాయిస్తే మృతదేహాలను వారి గ్రామాలకు తరలించడానికి వినియోగించాలని మంత్రి దృష్టికి తీసుకు రాగా మంత్రి స్పందిస్తూ 35 అంబులెన్సులు, వంద ఫీడర్ అంబులెన్సులు మంజూరు అయ్యాయన్నారు. స్థానికంగా ఉన్న డాక్టర్లను





నియమించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి స్పష్టం చేసారు. అరకు ఎంపి డా. తనూజా రాణి, మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా బి పాజిటివ్ బ్లడ్ అవసరమైనప్పటికీ సరిపడినంత నిల్వలు లేవని, సికిల్ సెల్ అనీమియలో దేశంలోనే రెండవ స్థానంలో ఉన్నామని మంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. సికిల్సెల్ అనీమియా వ్యాధి గ్రస్తులను గుర్తించి వారికి కార్డులు జారీ చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని, వారికి అందించే ఐదు వేల రూపాయల ఫించన్ ను పదివేలకు పెంచడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా అరకు శాసనసభ్యులు రేగం మత్స్య లింగం, రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీషాదేవి మంత్రి దృష్టికి తీసుకువచ్చిన సమస్యలపై మంత్రి స్పందిస్తూ త్వరలోనే అందరు ఎఎన్ఎంలు జిల్లాకు వస్తారని స్పష్టం చేసారు. అదేవిధంగా ఇటీవల వరదలకు పాడైన 43 కిలోమీటర్ల సీలేరు రహదారి నిర్మాణానికి రూ.46 కోట్లు మంజూరయ్యాయని, త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని వివరించారు.జిల్లా కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, స్వర్ణాంధ్ర విజన్ 2047ను దృష్టిలో పెట్టుకుని ప్రతి ఏడాది 15 శాతం గ్రోత్ రేట్ ఉండే విధంగా ప్రణాలికలు సిద్ధం చేసుకొని అమలు చేయాలని ఆదేశించారు. గ్రామాలలో తాగు నీరు సరఫరాకు అవసరమైన నీటి వనరులను గుర్తించాలని సూచించారు. ఈ సమావేశంలో ఎస్పీ అమిత్ బర్ధార్, సంయుక్త కలెక్టర్ డా. అభిషేక్ గౌడ్, ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, కట్టా సింహాచలం, అపూర్వ భరత్, సబ్ కలెక్టర్లు సౌర్యమన్ పటేల్, కల్పశ్రీ, జిల్లా, డివిజన్ స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అగాపే ఆశ్రమంలో అన్నదానం

**యాడికి నవంబర్ 04 సూర్య న్యూస్** మండలం లోని కమలపాడు రోడ్డులో గల రాఘవేంద్ర కాలనీలో ఉన్న ఆగాపే ఆశ్రమంలో చింతకుంట సోమన్న 18వ వర్ధంతిని



పురస్కరించుకొని ఆయన కుమారుడు చింతకుంట సుధీర్ బాబు వి ఆర్ ఓ భార్య అరుణ, కుమారులు సందీప్ రాజ్, ద్రవంత్ రాజ్ వీరి కుటుంబం అగాపే ఆశ్రమంలోని వారికి భోజనాలు సిద్ధపరిచి అన్నదానం చేశారు. మా తండ్రి జ్ఞాపకార్థ నిమిత్తమై ఆశ్రమంలో వారికి ఈ విధంగా మా కుటుంబంతో కలిసి అన్నదానం చేయడం మాకు ఆశీర్వాదకరమన్నారు.ఇందు నిమిత్తమై ఆశ్రమ ఫౌండర్ బత్తల ప్రసాద్, ఆశ్రమంలోని వారంతా వారి కుటుంబానికి కృతజ్ఞతలు తెలిపారు.

# బెల్ట్ షాపులు నిర్వహిస్తే చర్యలు తప్పవు

**దేశాయ్ గురురాజరావ్**

**నందవరం నవంబర్ 04 సూర్య న్యూస్** గ్రామాల్లో బెల్ట్ షాప్ నిర్వహిస్తే చర్యలు తప్పవని,టీడీపి మండల నాయకులు ,దేశాయ్ నెట్వర్క్ అధినేత, దేశాయి గురు



రాజారావు అన్నారు. సోమవారం నందవరంలో అక్రమంగా బెల్టు షాపులు నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలను కూడా లెక్కచేయకుండా.ఇలా బెల్ట్ షాపులు నిర్వహిస్తే తెలుగుదేశం పార్టీకి చెడ్డ పేరు వస్తుందని ఆయన మండిపడ్డారు. అవసరమైతే నందవరం మేజర్ పంచాయతీలో వైన్ షాప్ నిర్వహించాలని, ఎలాంటి అనుమతులు లేకుండా ఎలా బెల్ట్ షాపులు నిర్వహిస్తారని, అన్నారు. మేజర్ పంచాయతీలో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న అధికారులు మాత్రం నిమ్మకు నిర్వహిస్తున్నట్లు వ్యవహరిస్తున్నారని వారు ఆరోపించారు. అధికారులు స్పందించి వెంటనే బెల్టు షాపులపై తనిఖీలు నిర్వహించి. చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేశాయ్ యూత్ తదితరులు పాల్గొన్నారు.

### కిడ్నీ పేషెంట్ కు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో

# ఆర్థిక సహాయం

**తాళ్లపూడి నవంబర్ 04 సూర్య న్యూస్ :** రెండు కిడ్నీలు పాడయ్యి అనారోగ్యంతోబాధపడుతున్న పెద్దేవం గ్రామ మహిళ గణసాల పాశాలమ్మకు మెడిసిన్,





వైద్య ఖర్చులకు మానవత సేవా సంస్థ ఆధ్వర్యంలో 6 వేల రూపాయల ఆర్థికసాయం అందజేయడమైనదని సంస్థ అధ్యక్షుడు అంకెం సురేష్ కుమార్ తెలిపారు ఈమె గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారని, వైద్య ఖర్చులకు చాలా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. కష్టాలు, బాధల్లో ఉన్నవారికి సాయం అందించడమే మానవత ధ్యేయమని, విద్య, వైద్య ఖర్చులకు సంస్థ అధిక మొత్తంలో ఖర్చు చేస్తుందని తెలిపారు మానవతావాదులు మరింతమంది ముందుకు వచ్చి ఈ వ్యక్తికి సహాయం చేయుటకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు సంస్థ తరపున ఉచితంగా అందించే ఫ్రీజర్ బాక్సులు, శాంతి రథాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు సంస్థ మాజీ ట్రెజరర్ చెరుకు ఆంజనేయులు మాట్లాడుతూ కష్టాల్లో ఉన్నవారి ఒక్క కన్నీటి బొట్టునైనా తుడవడమే మానవత ధ్యేయమని, 600 ఇచ్చి సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం అవుతున్న ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో అంకెం సురేష్, సనపల రాజశేఖర్, అప్పన వీరహనుమంతరావు, సాయన సుబ్బారావు, పెమ్మాడి దుర్గాప్రసాద్, కొప్పాక వెంకటేశ్వరరావు, చెరుకు ఆంజనేయులు, తలారి రామమోహనరావు, అడదాడి వెంకటేశ్, గోళ్ల, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

### సుఖీభవ పథకం నగదును

# రైతుల ఖాతాలోకి జమ చేయాలి

**నందవరం నవంబర్ 04 సూర్య న్యూస్** అన్నదాత సుఖీభవ పథకం 20వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన



గౌడ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సమితి పిలుపుమేరకు కూటమి ప్రభుత్వం ప్రకటించిన నందవరం గ్రామ సచివాలయం ఒకటిలో సుఖీభవ పథకం 20వేల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని ,గ్రామపంచాయతీ కార్యదర్శి విజయలక్ష్మి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి పంపన గౌడ్ మాట్లాడుతూ. తెలుగుదేశం, జనసేన ,బిజెపి, కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు సూపర్ సిక్స్ ఆరు హామీలు ఇచ్చిందని అందులో ముఖ్యమైనది అన్నదాత సుఖీభవ పథకం అని 60 శాతం మంది రైతులు సన్నకారు మధ్య తరగతి రైతులకు ఆర్థిక సహాయం ఎంతో అవసరమని కానీ కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి ఆరు నెలలు కావస్తున్న జాప్యం చేస్తున్నందుకు రైతులు నిరాశ చెందుతున్నారని, వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు ఖరీఫ్ రబీ లో పంటలు వేసుకోవడానికి డబ్బులు అవసరమని కానీ ఖరీఫ్ సీజను ముగిసింది రబీ ప్రారంభమైంది కానీ ఇంతవరకు అన్నదాత సుఖీభవ పథకం నగదును రైతుల ఖాతాలోకి జమ చేయలేదు కావున ప్రభుత్వం రైతుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అన్నదాత సుఖీభవ పథకం రైతులందరికీ 20 వేల రూపాయలు అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం తాలూకా కార్యదర్శి శాంతప్ప, విజయకుమార్ ,ఆంజినేయులు,ముని ,తిమ్మప్ప ,తదితరులు పాల్గొన్నారు.

# శివాలయాల్లో ప్రత్యేక పూజలు



**పామిడి నవంబర్ 04 సూర్య న్యూస్ :** కార్తీక మాసం మొదటి కావడంతో పలు శివాలయాల్లో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు అనంతరం భక్తాదులు కమిటీ సభ్యులు మాట్లాడుతూ ముక్కోటి దేవతలకు దైవంగా పిలువబడి శివాలయం దేవాలయాల్లో కార్తీక సోమవారం కావడంతో పామిడి పట్టణంలో ఉన్నటువంటి శ్రీ భోగేశ్వర స్వామి దేవాలయంలో కూడా ప్రత్యేక పూజలు చేసి అలంకరించారు ప్రతి ఒక్క భక్తుడు శివాలయానికి వెళ్లి దర్శించుకుంటారు ఎందుకంటే శివుని ఆజ్ఞ లేనిదే , చీమైనా కు ట్టదని సామెత అందరికీ తెలిసినది ఎవరు ఎన్ని ఇబ్బందులు గురి అయిన ఎన్ని బాధలు ఉన్నా ఓం నమశివాయ ఓం నమశివాయ అంటే శివ నామస్మరణతో భక్తుల కోరికలు తీర్చే శివాలయాల్లో స్వామి వారిని దర్శించుకునేది వందలాదిమంది భక్తులు బారులు తీరానని తెలియజేశారు.

# బీసీ గర్జన భారీ బహిరంగ సభ విజయవంతం

**తమ్ముడబోయిన అర్జున్ ఆధ్వర్యంలో సభ సక్సెస్**

**ఇకపై ఓట్లు మావే...సీట్లు మావే...బీసీల అభివృద్ధికి మిర్యాలగూడ పురుడు పోసుకుంది..బీసీల ఐక్యత రాజ్యాధికారమే లక్ష్యం...తెలంగాణకు రేవంత్ రెడ్డే ఆఖరి ఓసీ సీఎం**

**ఈడబ్ల్యుసి రిజర్వేషన్లపై పోరాటం ఉధృతం చేస్తాం...నల్లగొండలో ఆరు కుటుంబాల సంగతి తేలుద్దాం...పందికొక్కు లెక్క మా సొమ్ము దోచుకున్రు**

**రెడ్లఓట్లతో గెలిస్తే నేను రాజీనామా చేస్తా...బీసీల ఓట్లతో గెలిస్తే మీరు రాజీనామా చేస్తారా..?...మిర్యాలగూడ బీసీ గర్జనలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న**

**మిర్యాలగూడ టౌన్ నవంబర్ 04 సూర్య న్యూస్ :** మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్లో బీసీ జేఏసీ నాయకులు తమ్మడ బోయిన అర్జున్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీసీ గర్జన సభకు పలు బీసీ నాయకులు, ముఖ్యఅతిథిగా పట్టభద్రుల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ అగ్రకులాల ఓట్లు తనకొద్దని బీసీల ఓట్లు మాకొద్దంటూ అగ్రకులాల వాళ్లు చెప్పగలరా? అని రెడ్డి సామాజికవర్గానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న సవాల్ విసిరారు.రాష్ట్రంలోని బీసీలంతా ఏకం అయ్యారని తెలిపారు.భవిష్యత్తులో బీసీలకే ఉన్నత పదవులుదక్కుతాయన్నారు.అగ్రకులాల వాళు ్లగడ్డుపరిస్థితులుఎదుర్కొంటారన్నారు.రాష్ట్రంలోని బీసీలంతా ఏకం అయ్యారని తెలిపారు. స్వతంత్రం సిద్ధించి 70 ఏళ్లు గడిచినా ఈ రాష్ట్రానికి ఒక్కసారి కూడా బీసీ ముఖ్యమంత్రి కాలేదన్నారు. తమను బీసీలుగా గుర్తించేందుకు 50 ఏళ్లకాలం పట్టిందని అన్నారు.బీసీ కుల గణన చేపట్టాలన్న రాహుల్ గాంధీ మాటను తాను స్వాగతిస్తు గౌరవిస్తున్నానని తెలిపారు. మోడీజీ గింతీ కరో నైతో కూర్చి ఖాళీ కరో అని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ రాష్ట్రానికి చివరి ఓసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలిపారు.రాబోయేది బీసీ ముఖ్యమంత్రి అని ధీమా వ్యక్తం చేశారు.రాబోయే ఎమ్మెల్సీ





ఎన్నికల్లో మూడు సీట్లు బీసీలకే దక్కాలని కోరారు.జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి బీసీ బిడ్డ బీసీ కే ఓటు వేయాలని కోరారు.పాలకులు పందికొక్కుల తీరు ప్రాజెక్టుల పేరు మీద పైసలు దోసుకుంటున్నారని దుయ్యపట్టారు.ఆరు గ్యారంటీల సంగతి నాకొద్దు కానీ నల్లగొండ జిల్లాలో ఆరు రెడ్డి కుటుంబాల సంగతి నాకు కావాలని ఆగ్రహం వ్యక్తం చేశారు.రైట్ టు రీకాలకు తీన్మార్ మల్లన్న సిద్ధమని నల్లగొండ ఎమ్మెల్యేలకు దమ్ముంటే రైట్ టు రికాల్ కు సిద్ధం కావాలని సవాలు విసిరారు.తెలంగాణ ఉద్యమంలో జానారెడ్డి కుటుంబం నుండి ఒక రక్తపు బొట్టు అయిన నేలకొరిగిందా అని ప్రశ్నించారు.కొండా లక్ష్మణ్,బెల్లి లలిత త్యాగాల ముందు మీ త్యాగాలు ఎంత అని చురకలేశారు.29 జీవోతో ఈ డబ్ల్యూసి ఉద్యోగాలు ఎత్తుకెళ్తున్నారని విమర్శించారు.ఓసి లో ఉన్న పేద పేద బిడ్డలకు ఈడబ్ల్యుసి రిజర్వేషన్ దక్కాలన్నారు. మిర్యాలగూడ ఆర్యవైశ్యులారా బీసీలతో కలిసి రండి మీ ఎమ్మెల్యే స్థానాలను పెంచుకోండి అని పిలుపునిచ్చారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

**గోపాలపురం నవంబర్ 04 సూర్య న్యూస్ :** పాఠశాలలో గత 52 సంవత్సరాల పాఠశాలలో గడిపిన మధురానుభూతులు, ఆత్మీయ పలకరింపులు చెమర్చిన, కళ్ళతో



చిరునవ్వుల మధ్య ఆనంద భాష్పాలతో అలింగనం చేసుకున్న పూర్వపు విద్యార్థులు. గోపాలపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో. 1971-72 సం? చదువుకున్న పూర్వ విద్యార్థులు. పాఠశాలయందు గెట్ టుగెదర్ ఏర్పాటుచేసు కొని యున్నారు. ఈ ఆత్మీయ కలయిక ప్రధానోపాధ్యాయులు ఎం సోమశేఖర్ అధ్యక్షతన నిర్వహించారు.ఈపాఠశాలలో హెచ్. యమ్ గా పనిచేసిన రాయల.అప్పారావు కుమా ర్డు ఇదే పాఠశాలలోకుమార్డు చదివి తదుపరి ఉన్నత విద్యభ్యాసం చేసి అగ్రికల్చరల్ డిపార్ట్ మెంటు నందు ఉన్నత పదవులను చేసి, పాఠ శాలను సందర్శించిన సందర్భముగా, రాయల అప్పారావు మాట్లాడుతూ1971-72 సంవత్సరంలో పదో తరగతి పాస్, 52 సంవత్సరాల కాలంలో అనేక సందర్భాల్లో ఒకరినొకరు కలుసుకున్నాం కానీ, మరి కొంతమంది విద్య, ఉపాధి, వివాహ, ఇతర కారణాలతో, జీవన పోరాటంలో విద్య ఉద్యోగం,పెళ్లి పిల్లలు బాధ్యతలు, మునిగి, తేలిన మనం మన ఉరుకులు పరుగులు జీవితాల్లో ఇది మరుపురాని రోజు అని అన్నారు. ఆనాడు మిత్రులు ఉపాధ్యాయుల తో గడిపిన మధుర క్షణాలను జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఈ అపూర్వ అవకాశం, మన ఆత్మీయ కలయిక అని అన్నారు.ఈ ,పాఠశాల పూర్వవిద్యార్థులు సుమారుగా 25 మంది పాఠశాలకు వచ్చి వారి ఆనాటి.. పూర్వ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకొన్నారు.పాఠశాలకు 20 కుర్చీలను బహూకరించాలనినిర్ణయము తీసుకొన్నారు. ఈపాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సోమ శేఖర్ అధ్యక్షతనజరిగినది .ఈ కార్యక్రమము నందు శ్రీమానుకొండ విద్యాసాగర్, కర్లపూడి, చిన్నబ్బాయి, మల్లిపూడి. సతీష్, షేక్.సి ఖిందర్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ కృష్ణమూర్తికి గౌరవ డాక్టరేట్ ప్రధానం


**పార్వతీపురం నవంబర్ 04 సూర్య న్యూస్ :** పార్వతీపురం టౌన్ పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న వృద్ధమిత్ర కోఆర్డినేటర్ కే.కృష్ణమూర్తి ( హెచ్.సి 1273). గత



పదేళ్లుగా పేద ప్రజలకు, వృద్ధులకు, దివ్యాంగులకు, వితంతువులకు, విద్యార్థులకు తమ జీతంలో కొంత భాగాన్ని కేటాయించి సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్న విషయం తెలిసిందే. దీనిలో భాగంగా ఆయనకు అనేక సత్కారాలు, సన్మానాలు దక్కుతున్నాయి.డే స్ప్రింగ్ టెక్నాలజీ యూనివర్సిటీ ( టెక్సాస్, అమెరికా) వారు సోమవారం హైదరాబాద్ లో ఆ సంస్థ ఛైర్మన్ మరియు డైరెక్టర్ ఎం.వి ప్రసాద్ మరియ ప్రముఖుల ఆధ్వర్యంలో కొమిరి. కృష్ణమూర్తి చేపడుతున్న సామాజిక సేవలకు గాను డాక్టరేట్ ప్రదానం చేసి సత్కరించారు.ఈ సందర్భంగా పోలీస్ కృష్ణమూర్తి కి పోలీస్ శాఖ, రాజకీయ ప్రముఖులు, వ్యాపారవేత్తలు, ప్రజలు నుంచి పెద్ద ఎత్తున అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# సీఎం ని కలిసిన వేమిరెడ్డి దంపతులు

**ప్రశాంతి రెడ్డి కి టిటిడి బోర్డు మెంబర్ గా అవకాశం కల్పించడంపై ధన్యవాదాలు**



**నెల్లూరు నవంబర్ 04 సూర్య న్యూస్** కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి కి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు మెంబర్గా అవకాశం కల్పించిన ముఖ్య మంత్రివర్యులు నారా చంద్రబాబు కి నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, ప్రశాంతిరెడ్డి దంపతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. సోమవారం అమరావతిలోని సీఎం నివాసానికి చేరుకున్న వేమిరెడ్డి దంపతులు.ఈ సందర్భంగా సీఎం ని కలిసి పుష్పగుచ్ఛం అందించారు. టిటిడి బోర్డు మెంబర్గా అవకాశం కల్పించడంపై సీఎం కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. దేవదేవుడి సేవకు అవకాశం రావడం సంతోషంగా ఉందని, తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకునేలా శ్రీవారి భక్తులకు సేవ చేస్తామని వారు స్పష్టం చేశారు.

### ఈఎంసీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలు వితంతువులకు

# నిత్యావసర సరుకులు పంపిణీ

**దుత్తలూరు నవంబర్ 04సూర్య న్యూస్** మండలంలోని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారు బుచ్చిరెడ్డిపాలెం మండలం న్యూ రామచంద్రాపురం గ్రామంలో ఉన్న




మహిమ వర్షిప్ చర్చ్ పాస్టర్ జాషువా డానియల్ వారి చర్చ్ నందు పేదవారు, వితంతువులు ఉన్నారని ఎడ్నమ్మ మెమోరియల్ క్రిస్టియన్ ఫౌండేషన్ వారికి విషయం తెలుపగా వెంటనే వారు స్పందించి వారి కోరిక మేరకు పాస్టర్ జాషువా డానియల్, పాస్టర్ ఇస్సాకు,పి ఎడ్వర్డ్ వారి సమక్షంలో సోమవారం వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పి ఎడ్వర్డ్ మాట్లాడుతూ, ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేస్తున్నామని, ఇవన్నీ కూడా మా శక్తి సామర్థ్యాలు కావని కేవలం దేవుని కృపను బట్టి మాత్రమే చేయగలుగుతున్నామని, అన్నారు.జరగనున్న ముందు రోజుల్లో కూడా ఆ దేవుని దయవల్ల ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంఘ కాపరి జాషువా డానియల్, సహోదరుడు రవి, మరియు సంఘ విశ్వాసులు పాల్గొన్నారు.

# ఇకపై ఇవి లేకుంటే మీ లైసెన్స్ రద్దే..!

**తస్మాత్ జాగ్రత్త ఇకపై బైక్ పై ప్రయాణిస్తున్న ఇరువురికి హెల్మెట్లు తప్పనిసరి**

**విశాఖపట్నం/కంచరపాలెం నవంబర్ 04 సూర్య న్యూస్ :** హెల్మెట్ లేకుండా రోడ్డు యాక్సిడెంట్స్,విరివిగా జరగడంతో, నిర్దాక్షిణ్యంగా ప్రాణాలను కోల్పోతూ కుటుంబాలు వీధిన పడుతున్నాయి, ట్రాఫిక్ సిబ్బంది ఎన్ని మార్లు హెచ్చరించినప్పటికీని, ప్రజల్లో ఎటువంటి మార్పు రావడం లేదు, పైపెచ్చు విలువైన ప్రాణాలు హెల్మెట్ లేని కారణంగానే అధిక శాతం లో కోల్పోతున్నారు కుటుంబాలను నడిరోడ్న విడిచి పెడుతున్నారు, యువత క్షణిక ఆవేశంలో అధిక వేగంతో యాక్సిడెంట్ కు గురవుతూ తమ విలువైన భవిష్యత్తును కోల్పోతుంది, అనేకమైన ఇన్సూరెన్స్ లో హెల్మెట్ లేక ఇన్సూరెన్స్ వర్తించడం లేదు.వీటిపై కంచరపాలెం ట్రాఫిక్ సిఐ దాశరథి, ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తూ అనేక లకు చలనాలు విధించారు.ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఇరువురికి హెల్మెట్లు తప్పనిసరి చేస్తూ ప్రభుత్వ ఆదేశాలు జారీ చేశాయి.యాక్సిడెంట్ లో ఇన్సూరెన్స్ లో హెల్మెట్ల శిరోధారణం కంపల్సరీ లేనియెడల ఇన్సూరెన్స్ లు కూడా





వర్తించవు, దీనిపై కంచరపాలెం ట్రాఫిక్ సీఏ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు.మర్రిపాలెం 104 ఏరియా థియేటర్ వద్ద సోమవారం భారీ ఎత్తున హెల్మెట్ లేని వాహనాలకు చలానాలు విధించారు, ద్విచక్ర వాహనాలు పై ప్రయాణిస్తున్న ఇరువురికి హెల్మెట్లు తప్పనిసరి ప్రభుత్వ ఉత్తర్వులు మేరకు,ఇకపై బైక్పై వెళ్తున్న ఇరువురికి,స్త్రీలైనా పురుషులైనా,హెల్మెట్ తప్పనిసరి అని,కోర్టు ఆదేశాల మేరకు,చలానా విధించారు ఇదేవిధంగా హెల్మెట్ లేకుండా రెండు నెలలు లోపు దొరికితే,రెండవ హెచ్చరికగా అధిక చలానా విధిస్తారు,మరో ఆరు నెలల లోపు,ఇరువురిలో ఎవరికైనా హెల్మెట్ లేకుండా,ప్రయాణం చేస్తే లైసెన్సు రద్దు చేస్తారని తెలియపరిచారు,కంచరపాలెం ట్రాఫిక్ సిఐ దాసరది ఆదేశాల మేరకు,ట్రాఫిక్ ఎస్ఐ మహమ్మద్ ఉల్లాఖ్ మరియు సిబ్బంది సోమవారం ఉదయం హెల్మెట్ల పై అవగాహన కల్పిస్తూ లేని వారికి చలానాలు విధించారు.

## సీసీ రోడ్ల పనుల్లో పాల్గొన్న ఎంపీడీవో



**విడవలూరు నవంబర్ 04 సూర్య న్యూస్** మండలం లో అన్నరెడ్డిపాలెం పంచాయితీ భద్రాచలం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సిసి రోడ్లనుఎంపీడీవో నగేష్ కు మారి పరిశీలించారు. కొలతల ప్రకారం, మెటీరియల్ నాణ్యత తప్పనిసరిగా ఉండాలని కాంట్రాక్టర్లకు సూచించారు. ఎక్కువ రోజులు ఉండాలని రోడ్డు పూర్తయిన తర్వాత గట్టిదనం కోసం నీళ్లు నింపాలని తెలియజేశారు.జరిగే సిసి రోడ్లు పనులు వేగవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నగేష్ కుమారి,ఏఈ శ్యాంసుందర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సుజిత పాల్గొన్నారు.

### దాతృత్వం చాటుకున్న....
## ప్రధానోపాధ్యాయురాలి కుమారుడు నిఖిల్ సాయి

**యాడికి నవంబర్ 04 సూర్య న్యూస్** సేవాగుణంలో తల్లిదండ్రులను ఆదర్శంగా తీసుకున్న నికిల్ సాయి తన పుట్టినరోజు సందర్భంగా కూడబెట్టిన డబ్బులతో తన తల్లి



ఉపాధ్యాయురాలుగా పనిచేస్తున్న పాఠశాలలో తన పుట్టినరోజుని ఘనంగా జరుపుకోవడం జరిగింది. వివరాలలోకి వెళితే మండల కేంద్రంలోని ఎం.పి. యూ.పి. పాఠశాల వేములపాడు యందు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బి.గాయత్రి కుమారుడు యంమ్ .నిఖిల్ సాయి పుట్టిన రోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అందరికీ పలకలు, రైటింగ్ ప్యాడ్స్, జామెట్రీ బాక్సెస్, కలర్ పెన్సిల్స్, పెన్సిల్స్, ఎరేసర్స్, మెండర్స్, స్కేల్స్ మరియు స్లేట్ పెన్సిల్స్ ను అందించడం తో పాటు, అందరికీ మంచి రుచికరమైన భోజనం పెట్టించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగినది.పాఠశాల తరపున ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి కి కృతజ్ఞతలు తెలియజేశారు.

### జనసేన పార్టీ సీనియర్ నాయకుడు..
# డాక్టర్ అడపా శ్రీను

**కాపు కళ్యాణ మండపం కడితే నా వంతు సాయం లక్ష రూపాయలు**

**తూర్పుగోదావరి /కోరుకొండ నవంబర్04 సూర్య న్యూస్:** రాజానగరం నియోజకవర్గం కోరుకొండ మండలం బూరుగుపూడిగ్రామంలో 'కాపు శివ సాయి సంక్షేమ సంఘం'




పిలుపుమేరకు జనసేన సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్ ముఖ్యఅతిథిగాహాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కాపులు అంటే సమాజానికి రక్షకులు,సేవకులు, కాపు కాసేవారిని అర్థం, మన పిల్లలందరికీ ఉన్నతమైనవిద్యను అందించి తదనంతరం ఉద్యోగాలు, వ్యాపారాల వైపు అడుగులు వేసేలాగా తల్లిదండ్రులు అందరూ ప్రోత్సహించాలని అలాగేకాపులు వేరే కులాల వారి అందర్నీ మంచి మనసుతో ప్రేమతో దగ్గరికి చేర్చుకుని, అవసరమైతే వీలైనంత సహాయం చేసి ఎదుటి కులాలవారికి తోడుగా నీడగా అండగా ఉండాలని పిలుపునిచ్చారు. అన్ని కులాల వారు మనల్ని మెచ్చుకునేలాగా ప్రతి గ్రామంలో కాపులు చిన్న పెద్ద యువకులు అందరూ వ్యవహరించాలని డా. అడపా శ్రీనివాస్ సూచించారు. అందరికీ ఉపయోగకరంగా కాపు కల్యాణ మండపం నిర్మిస్తే తాను ఒక లక్ష రూపాయల విరాళాన్ని అందిస్తాననిసభాముఖంగా హర్షధ్వానాలు మధ్య శ్రీనివాస్ ప్రకటించారు. నూతనంగా ఏర్పడిన 'కాపు శివ సాయి సంక్షేమ సంఘానికి భారీగా కాపుసోదరులు తరలి వచ్చారు. నూతన కార్యవర్గంలో ఎన్నికైనప్రెసిడెంట్ కట్టా వీర సూరి, వైస్ ప్రెసిడెంట్ పాలిప్ రెడ్డి కాశి, సెక్రటరీకనుబుజ్జి జయరామ్, ట్రెజరీ చిక్కి రెడ్డి మల్లికార్జునరావులకు శ్రీనివాస్ తన అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాపు నాయకులు, గ్రామస్తులు, యూత్ సభ్యులు పాల్గొన్నారు. జనసేన పార్టీ సీనియర్ నాయకుడు డా. అడపా శ్రీనివాస్ అన్నారు.

## వాహనాల దొంగను పోలీసులకు అప్పగింత



**గోరంట్ల నవంబర్ 04 సూర్య న్యూస్** పట్టణంలోని భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో సోమవారం వారపు సంత రద్దీ కావడంతో ద్విచక్ర వాహనాన్ని దొంగలించేందుకు ప్రయత్నించిన ఒడిసి మండలం వీరప్ప పల్లికి చెందిన శ్రీనివాసులు ను ఆ ప్రాంత ప్రజలు పట్టుకొని పోలీసులకు సమాచారం అందించి,అప్పగించారు.దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## దుర్గంలో మానసిక రోగులను రిమ్స్ కు తరలించిన – మనోబంధు ట్రస్ట్

**రాయదుర్గం నవంబర్ 04 సూర్య న్యూస్** ఐదుగురు మానసిక రోగులను గుర్తించి కడప వేద్యశాలలో చేర్పించారు ఈ సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని మానసిక లేని ముగ్గురు






మహిళలు ఒక పురుషుడు. వారి వల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి వారిని చికిత్స కోసం రిమ్స్ కు వైద్యశాలలో చేర్పించినట్లు తెలిపారు దుర్గం పట్టణానికి చెందిన రేణుకమ్మ మా దేవి దేవి తిప్పేరుద్ర అనంతపురానికి చెందిన పద్మలను భీమవరానికి చెందిన మనోబంధు ట్రస్ట్ వారి అంబులెన్సులో తరలించారు. అనంతపురాని కి చెందిన సామాజిక సేవకురాలు ఎం. శశికళ. ఆత్మకూర్ మండలం గోరి గరిదిడ్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తున్నారు. రాయదుర్గానికి చెందిన ఏసి ఉపాధ్యాయురాలు ఈశ్వరమ్మ ఆమె భర్త రవి రాజు మెకానిక్ సతీష్ వైద్య సిబ్బందితో కలిసి కడప వైద్య శాలలో చేర్పించినట్లు తెలిపారు చేర్పించినట్లు తెలిపారు జడ్జి పోలీసులు మహిళ శిశు సంక్షేమ శాఖ అధికారులకు సమాచారం అందించామని ఆమె తెలియజేశారు ఆమెను పట్టణ ప్రజలు అభినందించారు.

# కార్మికుల సమస్యలపై అర్ధనగ్నంగా నిరసన–సిఐటీయు

**రాయదుర్గం నవంబర్04 సూర్య న్యూస్ :** పురపాలక సంఘ పరిధిలోని పారిశుద్ధ ఇంజనీరింగ్ విభాగాల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ సిఐటియు ఆధ్వర్యంలో అర్ధనగ్నంగా నిరసన తెలిపారు. సోమవారం రాయదుర్గం పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికుల కార్యాలయం నుండి స్థానిక మున్సిపల్ కార్యాలయం వరకు భారీ ఎత్తున కార్మికులతో కలిసి అర్ధనగ్నంగా ప్రభుత్వ పరిపాలన పనితీరుపై నిరసనలు తెలుపుతూ అర్ధనగ్నంగా ర్యాలీ చేపట్టారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ముందు బైఠాయించి కొన్ని నెలలుగా కార్మికులకు వేతనాలు అందకపోవడంతో భిక్షాటన చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. అనంతరం సిఐటియు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున, యూనియన్ జిల్లా కార్యదర్శి ఏటీఎం నాగరాజులు మున్సిపల్ కమిషనర్ దివాకర్ రెడ్డి ని లదీశారు. ఈసందర్భంగావారుమాట్లాడుతూమున్సిపాలిటీ నందు గత కొన్ని సంవత్సరాలుగా పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ విభాగంలో విధులు నిర్వహిస్తున్న కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలకవర్గం స్పందించి సమస్యలు పరిష్కారం చేయకపోతే దశలవారీగా ఆందోళన పోరాటాలు చేపట్టి నిరవధిక సమ్మెలోకి వెళ్లడానికి కూడా వెనకాడబోమని హెచ్చరించారు.పురపాలక సంఘంలో పారిశుద్ధ్య కార్మికులకు 2024 జనవరి నెలలో హెల్త్ అలవెన్స్ బకాయి ఉందని, అదేవిధంగా అక్టోబర్ నెల జీతం కూడా కార్మికుల ఖాతాలో జమ అవ్వలేదని, మరియు పట్టణంలో పెద్ద మురికి కాలువల పూడికతీత కోసం పనిచేసిన కార్మికులకు రెండు నెలలకు



సంబంధించిన వేతనాలు బకాయి చెల్లించాలన్నారు. , అదేవిధంగా సంవత్సరాల తరబడి కార్మికులకు అందించాల్సిన పనిముట్లు, రక్షణ పరికరాలు ఇవ్వడంలో అలసత్వం వహించడం సరైనది కాదని, కార్మికులకు అవసరమైన పనిముట్లు పరికరాలను అందించకపోతే పట్టణాన్ని ఏ విధంగా శుభ్రపరుస్తారో మున్సిపల్ కమిషనర్ సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. జనాభా కి అనుగుణంగా కార్మికుల సంఖ్యను పెంచకపోవడంతో ప్రస్తుతం ఉన్న కార్మికులపై అదనపు పనిభారం పడుతోందని, తక్షణమే రాయదుర్గం పరిపాలక సంఘంలో కార్మికుల సంఖ్యను పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఇంజనీరింగ్ కార్మికులకు టి.ఏ, డి. ఏ లు అమలు చేయాలని, కార్మికుల మీద అదనపు పనిభారం మోపకుండా ఇంజనీరింగ్ కార్మికుల సంఖ్యను పెంచాలని, గత సమ్మె కాలంలో ఇచ్చిన హామీ ప్రకారం ఇంజనీరింగ్ కార్మికులకు వేతనాలు పెంచి, రిస్క్ అలవెన్స్ ఇస్తూ పని భద్రత కల్పించాలని, చనిపోయిన పారిశుద్ధ్య మరియు ఇంజనీరింగ్ కార్మికుల కుటుంబ సభ్యులలో ఒకరికి ఉపాధి కల్పించి ఎక్స్ గ్రేసియా మరియు డెత్ బెనిఫిట్స్ వెంటనే ఇప్పించాలని,కార్మికులందరికీ ఇల్లు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు మున్సిపల్ ఔట్సోర్సింగ్ కార్మికులకు వర్తింపచేయాలని కోరారు. సమస్యలపై అనేకసార్లు సిఐటియు నాయకత్వం మున్సిపల్ పాలకవర్గం మరియు కమిషనర్ దృష్టికి తీసుకెళ్లిన స్థానికంగా ఉన్న సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తూ కార్మికులకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇప్పటికైనా తక్షణమే మున్సిపల్ పాలకవర్గం మరియు మున్సిపల్ కమిషనర్ స్పందించి తక్షణమే కార్మికులు ఎదుర్కొంటున్న స్థానిక సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో సమస్యలను పరిష్కరించే వరకు విధులను బహిష్కరించి అవసరమైతే నిరవధిక సమ్మె చెప్పటానికి సంసిద్ధం కావాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం కమిటీ సభ్యులు మధు, తిమ్మరాజులు , మున్సిపల్ యూనియన్ జిల్లా కోశాధికారి బత్తుల.ఆదినారాయణ, పట్టణ ప్రధాన కార్యదర్శి మల్లేష్,తిప్పేస్వామి, బసవరాజు, ఆదిలక్ష్మి, కామాక్షి,రమేష్, తిప్పేరుద్ర, నరసింహులు మరియు తదితర కమిటీ సభ్యులు కార్మికులు పాల్గొన్నారు.

## మహానంది క్షేత్రంలో నందీశ్వరునికి పూజలు

**మహానంది నవంబర్ 04 సూర్య న్యూస్** మహానంది క్షేత్రంలో తొలి కార్తీక సోమవారం రోజున నందీశ్వరునికి పూజ కార్యక్రమాలు నిర్వహించడం. ఆలయ కార్యనిర్వాహణాధికారి నల్ల కాలువ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ నందికి వందనం కార్యక్రమం నిర్వహించడం మహానంది క్షేత్రంలో జరిగింది అలాగే మన ఊరు మన గుడి అనే సంస్థలు స్థాపించిన శివ కుమార్ రెడ్డి వారి ధర్మపత్ని చేతుల మీదుగా నందీశ్వరునికి పూజా కార్యక్రమాలు నిర్వహించి నందీశ్వరునికి గ్రసము తినిపించి ఈ



కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందిని ఆలయ కార్య నిర్వహణ అధికారి నల్లగాలో శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కార్తీకమాసం తొలి సోమవారం సందర్భంగా నందీశ్వరుడు జన్మించిన మహానంది క్షేత్రం ఉన్న నంద్యాల జిల్లాకు చెందిన శివకుమార్ రెడ్డి మన ఊరు మనగుడి,సంఘం వారు నంద్యాల జిల్లాలో ప్రతి ప్రాంతంలో వృషభ పూజ చేసినారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎం శ్రీనివాస్ రెడ్డి, నంద్యాల జిల్లాకు చెందిన మన ఊరు మన గుడి సంఘం వారు శివకుమార్ రెడ్డి, ఆలయ వేద పండితులు రవిశంకర్ శర్మ ఓదాని ఆలయ అర్చకులు శరభయ్య, ఆలయ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మొదటి కార్తీక సోమవారం రోజున
## మహానంది క్షేత్రంలో భక్తుల రద్దీ

**మహానందినవంబర్ 04సూర్య న్యూస్** మహిమాన్వితము మహానంది క్షేత్రం కార్తీక మొదటి రోజున మహానంది క్షేత్రంలో భక్తులతో కలకలలాడింది.ముందుగా భక్తులు పుష్కరిణిలో స్నానం ముగించుకొని స్వామివారికి అభిషేకము అమ్మవారికి కుంకుమార్చనలు భక్తులు నిర్వహించుకొని స్వామి అమ్మవార్లు తీర్థప్రసాదాలు తీసుకున్నారు. అలాగే ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ కార్తీక మాసంలో ఏ సంవత్సరములేని మహానంది క్షేత్రంలో విద్యుత్ దీపాలంకరణ మేము చేసాము అని అలాగే కార్తీక మాసం సందర్భంగా ఆది సోమవారాల్లో అన్నదాన కార్యక్రమము ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు అన్నదాన కార్యక్రమం నిర్వహించామని పేర్కొన్నారు.






### అన్నదాత సుఖీభవ20వేల రూపాయలను
## వెంటనే రైతులకు అందించాలి

**: ఆంధ్రప్రదేశ్ రైతుసంఘము**

**యాడికి నవంబర్ 04 సూర్య న్యూస్** మండలవ్యాప్తంగా అన్న దాతలకు పెట్టుబడి రాయితీ అన్నదాత సుఖీభవ 20వేల రూపాయలను వెంటనే రైతులకు అందించాలని రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటరాముడు యాదవ్ డిమాండ్ చేస్తూ తహసిల్దార్ కార్యాలయం ఎదుట రైతులతో కలిసి సోమ వారం ధర్నా నిర్వహిం చారు.ఈ సందర్భంగా వెంకట రాముడు యాదవ్ మాట్లాడుతూ అన్నిరక ములపంటలు రైతన్నలు సాగు చేశారు వర్షాభావ పరిస్థితుల వలన చీడపీడలతో పంటలు



దెబ్బతిన్నాయి దానివల్ల రైతులకు పెట్టుబడి కూడా వచ్చే పరిస్థితి లేదు . రైతులు ప్రైవేట్ వ్యక్తుల దగ్గర నుండి అప్పులు చేసి పంటలు సాగు చేస్తున్నారు అందువల్ల రైతులు అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారు ఒకపక్క పంటలు పెట్టుబడులురాని పరిస్థితి ,ఆరకోర పండినపంటలు గిట్టుబాటు ధర లేక మరోపక్క కుటుంబాల పోషణ భారమై రైతులు ఆత్మహత్యల వైపు మలుచున్నారు అందుకే రైతాంగాన్ని ఆదుకోవాలంటే ప్రభుత్వం హామీ ఇచ్చిన అన్నదాత సుఖీభవ 20,000వేల మొత్తాన్ని రైతులు అందించాలి ,రైతులు తీసుకున్న రుణాలు అన్నిటిని మాఫీ చేసి తిరిగి కొత్త రుణాలు ఇవ్వాలి, కావున తక్షణమే రైతులకు కరువు సహాయక చర్యలు చేపట్టాలని ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం ద్వారా డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని డిప్యూటీ తహసిల్దార్ శ్రీనివాసులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్ష ,కార్యదర్శులు శ్రీరాములు, ఓబిరెడ్డి, సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డే రాముడు రైతు సంఘం నాయకులు ఆదినారాయణ యాదవ్, సిపిఐ సీనియర్ నాయకులు గరిడీ శివన్న, బండారు రాఘవ, కుళాయి రెడ్డి, వెంకటస్వామి, ఆంజనేయులు, కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అభిజ్ఞా నృత్య కారిణి కి ఘన సన్మానం

**హిందూపురం నవంబర్ 04సూర్య న్యూస్** పట్టణానికి చెందిన అభిజ్ఞా నృత్యాలయం గురువు చంద్రభాను చతుర్వేది ని సోమవారం ఘంటసాల అభిమాన సంఘము ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం ఘవించారు.కర్ణాటక అచీవ్మెంట్ బుక్ ఆఫ్ రికార్డ్ ఉడిపి శ్రీకృష్ణ దేవస్థానము నందు నిరవధికంగా 14 గంటలసేపు 100 విద్యార్థుల తో శ్రీకృష్ణునికి నృత్య నీరాజనం చేసి కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డ్ ను నెలకొల్పారు.ఈ కార్యక్రమానికి ఆంధ్ర ,కర్ణాటక ,తమిళ నాడు మొదలగు ప్రాంతాల నుండి విద్యార్థులు పాల్గొని భరతనాట్యం కూచిపూడి మోహిని హట్టం మొదలగు వాటిలో ప్రతిభ కనబరిచారు. అభిజ్ఞా నృత్యాలయం గురువు చంద్రభాను చతుర్వేది ఆలయ మఠాధిపతి శ్రీశ్రీ సుగేంద్ర తీర్థ స్వామీజీ, కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డ్ చీఫ్ కోఆర్డినేటర్ అశ్విని , ప్రముఖ నృత్య గురువు, చిన్న జీయర్ స్వామి ఆశ్రమ నృత్యాచార్యులు ఘంటసాల పవన్ కుమార్, శ్రీ శ్రీ అశ్వత నారాయణ స్వామీజీ, చేతుల మీదుగా కర్ణాటక బుక్ ఆఫ్ రికార్డును చంద్ర భాను చతుర్వేది అందుకున్నారు. ఈ కార్యక్రమం లో హిందూపురం పట్టణానికి చెందిన కవులు, కళాకారులు, తదితరులు పాల్గొన్నారు.







# బలబద్రపురం ఊర చెరువు సుందరీకరణలో అవినీతి బాగోతం

**బిక్కవోలు నవంబర్04 సూర్య న్యూస్:** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో గత వైసిపి పాలనలో ఊర చెరువు సుందరీకరణలో భాగంగా భారీ అవినీతి జరిగిందని పలు ఆరోపణలు రావడంతో స్థానిక ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మరియు రుడా అధికారులతో కలిసి సోమవారం ఆరోపణలు జరుగుతున్న ప్రదేశాన్ని సందర్శించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో బలబద్రపురంలో గల ఊరచెరువు సుందరీకరణ మాట అటు నుంచి చెరువుకి రావలసిన నీళ్లు రాకుండా చేసి చెరువు నుండి వెళ్ళవలసిన నీళ్లు వెళ్లకుండా చేయడంతో మత్స్యకారులు తనకి ఫిర్యాదు చేయడంతో రూడా అధికారులతో సందర్శించడం జరిగిందని చెరువుసుందరీకరణలో భాగంగా కోటి 50 లక్షలు రూపాయలు రూడా నుంచి మంజూరు చేయడం జరిగిందని రుడా అధికారులను వివరం కోరగా అధికారులు చెప్పే మాటలకు అక్కడ జరిగిన అభివృద్ధికి ఎటువంటి సంబంధం లేదని ఆయన అన్నారు



స్థానిక ఎమ్మెల్యే అడిగిన ప్రశ్నలకు అధికారులు నుండి ఏ విధమైన స్పందన లేకపోవడం గమనార్హం అధికారులు ఇచ్చిన వివరాల ప్రకారం చెరువు సుందరీకరణలో బహిరంగ వ్యాయామశాల వాకింగ్ ట్రాక్ చిన్నపిల్లలు ఆడుకోవడానికి కావలసిన సామాగ్రి అమర్చినట్టు అధికారులు ఇచ్చిన వివరాలు చూసి గ్రామస్తులు నివ్వెరపోయారు చెరువు సుందరీకరణ పేరుతో భారీగానే నిధులు స్వాహా చేశారని ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు అంతేకాకుండా చెరువుకు ఎగువ నుంచి రావలసిన నీరు ఏ విధంగా వస్తుంది చెరువులో ఉన్న నీరు దిగువకు ఏ విధంగా వెళుతుంది అన్న విషయం అవగాహన లేకుండానే నిధులు ఎలా మంజూరు చేశారంటూ ఎమ్మెల్యే నిలదీయడంతో అధికారులు బాగోతం బయటపడటమే కాకుండా అధికారులు కూడా గత ప్రభుత్వ నాయకులతో కుమ్మక్కయ్యారని తేటతెల్లడమవుతుంది. నిజాయితీకి మారుపేరు అని చెప్పుకునే మాజీ ఎమ్మెల్యే సూర్యనారాయణ రెడ్డి మరియు గ్రామ వైకాపానాయకులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే ఈ కార్యక్రమంలో బలబద్రపురం ఎన్డీఏ కూటమి నాయకులు అధికారులు కార్యకర్తలు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## చిలమత్తూరు మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలి-సిపియం

**చిలమత్తూరు నవంబర్ 04సూర్య న్యూస్ :** మండల తహసీల్దారు కి సిపియం అధ్వర్యంలోసోమవారం వినతి పత్రం అందించదం జరిగింది. ఈ సంధర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఫిరంగి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన కరువు మండలాల జాబితాలో శ్రీ సత్య సాయి జిల్లాలోని 32 మండలాలకు గాను 10 మండలాలను మాత్రమే కరువు మండలాలుగా ప్రభుత్వం ప్రకటించింది. ఖరీఫ్ సీజన్ లో అతివృష్టితో చిలమత్తూరు మండల వ్యాప్తంగా పంటలు సాగుచేసిన రైతాంగం పూర్తిగా నష్టపోయారని,ఈ ఖరిఫ్ లో సకాలంలో వర్షాలు రాక చిలమత్తూరు మండలం లో గత సంవత్సరం కన్న ఈ సంవత్సరం అధిక పంటను సాగు చేసారు కాని ఆ పంటలు సకాలంలో వర్షం పడకుండా పరోక్షంగా నష్టం వాటిలింది. కావున తక్షణమే చిలమత్తూరు మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమం సిపియం మండల నాయకులు రామచంద్ర సాధాశివరెడ్డి, నాగరాజ్, రామాంజి, అశ్వత్థా రెడ్డి,షామి, తదితరులు పాల్గోన్నరు.



### ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి
## పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు

**కాకినాడ బ్యూరో పిఠాపురం నవంబర్ 04 సూర్య న్యూస్** ఉప ముఖ్యమంత్రి సీఎం పవన్ కళ్యాణ్ క్రిమినల్స్‌కు కులం, మతం ఉండదని స్పష్టం చేశారు. లైంగికదాడికి తెగబడే వారికి కఠిన చర్యలు తీసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇటీవల జరుగుతున్న ఘటనలపై విచారం వ్యక్తం చేశారు. ఆ ఘటనలకు హెూంమంత్రి అనిత బాధ్యత వహించాలని కోరారు. సంబంధిత మంత్రులు బాధ్యతాయుతంగా మెలగాలని సూచించారు. చలనం లేకుండా ఉంటే క్రిమినల్స్ రెచ్చిపోతారని చెప్పుకొచ్చారు. పరిస్థితి ఇలానే ఉంటే నేనే హెూం మంత్రి బాధ్యతలు తీసుకోవాల్సి వస్తోందని స్పష్టం చేశారు. పవన్ కల్యాణ్ చేసిన వ్యాఖ్యలు ఆంధ్రప్రదేశ్ రాజకీయ వర్గాల్లో తీవ్ర దుమారం రేపాయి హెూంమంత్రి పదవి చేపట్టిన తర్వాత వంగలపూడి అనిత పవన్ కల్యాణ్ వద్ద ఆశీస్సులు తీసుకున్న సంగతి తెలిసిందే అయినప్పటికీ క్రిమినల్స్ పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించడం లేదని పవన్ కల్యాణ్ ఆగ్రహంతోఅన్నారు.



## క్లాప్ వాహన డ్రైవర్లు బిక్షటన

**11వ రోజు కొనసాగుతున్న క్లాప్ డ్రైవర్ల ఆందోళన**

**కాకినాడ బ్యూరో నవంబర్ 04 సూర్య న్యూస్ :** డ్రైవర్ల సమస్యలు పరిష్కరించని మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు క్లాప్ డ్రైవర్ల మూడు నెలల బకాయి జీతాలు చెల్లించాలని కోరుతూ చేపట్టిన ఆందోళన 11వ రోజుకు చేరుకుంది. 11వ రోజు ఆందోళనలో భాగంగా కాకినాడ కలెక్టర్ ఆఫీస్ వద్ద నుంచి డ్రైవర్స్ అందరూ భిక్షటన చేసుకుంటూ మెయిన్ రోడ్డు వరకు వెళ్లారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు కాకినాడ నగర కన్వీనర్ మలకా వెంకటరమణ మాట్లాడుతూ మూడు నెలల నుంచి జీతాలు లేకపోవడంతో కార్మికులు ఈరోజు భిక్షటన చేశారని త్వరగా వేతనాలు వేయించకపోతే కుటుంబాలను పోషించుకోవడం కష్టమై ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితిలు కూడా ఏర్పడుతున్నావని దీనిని అధికారులు పరిశీలన చేయాలని అన్నారు. క్లాప్ డ్రైవర్ల సమస్యల పట్ల మున్సిపల్ అధికారులు, జిల్లా అధికారులు నిమ్మకు నీరు ఎత్తినట్టు వ్యవహరించడం సరైనది కాదని 11 రోజుల నుంచి ఆందోళన చేస్తుంటే జిల్లాలో ఉన్న అధికారులు మున్సిపల్ అధికారులు ఏం పరిష్కారం చూపారో తెలియజేయాలని అన్నారు. బకాయి జీతాలు వేయించడం మరింత ఆలస్యం చేస్తే మున్సిపల్ ఆఫీస్ ని స్తంభింప చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, సంతోష్, దుర్గాప్రసాద్, దుర్గ బాబు, ఆర్ వెంకటేష్, అరుణ్ కుమార్, కొండబాబు, శ్రీను, భద్ర, భైరవ స్వామి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు విరాళం


**అందజేసిన విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల**

**తూర్పుగోదావరి /గోకవరం నవంబర్ 04సూర్య న్యూస్:** శ్రీ కనక దుర్గమ్మ వారి నవరాత్రి మహెూత్సవాలు పురస్కరించుకొని, అమ్మవారు ఉత్సవాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు ప్రకటించిన విరాళల్లో భాగంగా నాలుగు లక్షల రూపాయల చెక్కును దేవి చౌక్ కమిటీ సభ్యులకు ఆదివారం రాత్రి కంబాల శ్రీనివాస రావు అందజేశారు. ఈ సందర్భంగా రామసేన అధ్యక్షులు కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ గత నెల అక్టోబర్ లో తొమ్మిది రోజులపాటు దేవి చౌక్ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. ఈ ఉత్సవాలకు మొత్తం 15 లక్షల రూపాయలు విరాళం ప్రకటించడం జరిగిందని తెలిపారు. ఆదివారం నాలుగు లక్షల రూపాయల చెక్ ను దేవి చౌక్ కమిటీ సభ్యులకు అందజేశామన్నారు. వచ్చే ఏడాది ఉత్సవాలు మరింత ఘనంగా నిర్వహిస్తామని వెల్లడించారు. గోకవరం గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని అన్నారు.



## అధికారమా ఈ రోడ్డు కనబడుతోందా మాగ్రామస్తులు గోడు వినపడుతుందా..!

**అనంతగిరి నవంబర్ 04 సూర్య న్యూస్** కివర్ల పంచాయతీ పరిధి పినకోట నుండి చటకంబ, పుత్తికాపుట్టు మీదగా కలిపినా రహదారి నిర్మాణ పనులు పూర్తి చేయాలని గిరిజనులు ఆవేదన వెక్తం చేస్తున్నారు. మండలంలోని కురుస్తున్న భారీ వర్షాలకు కంకర రోడ్ కోతకు గురైందన్నారు. దీంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని గిరిజనులు వాపోతున్నారు. ఈ సమస్యపై ప్రభుత్వం అధికారులు స్పందించి గిరిజనులు సోమవారం కోరారు. గ్రామాలు మీదుగా రోడ్డు నిర్మాణ పనులు తూతుమాత్రంగా చేపట్టారు సంబంధిత అధికారులు పర్యవేక్షణ లేకపోవడం, కాంట్రాక్టర్లు ఇష్టారాజ్యంగా పనులు చేపట్టడంతోపాటు మట్టిరోడ్డు పనులు చేపట్టేటప్పుడు రోడ్డుకు ఇరువైపులా కాలువలు, అక్కడకక్కడ గుంతలు పడి కల్వర్టులు వంటి పనులు చేపట్టాల్సి ఉంది. అయితే రోడ్డు పనుల అంచనాల్లో అవి ఉన్నాయో లేదోగానీ ప్రస్తుత చేపడుతున్న పనుల్లో అవి లేకపోవడం వల్ల నిర్మాణంలో ఉన్న రోడ్డుపైనే వర్షపునీరు ప్రవహించడం వల్ల రోడ్డు మొత్తం బాటలుగా ఏర్పడడంతోపాటు ఇరువైపులా కోతకు గురై కొట్టుకుపోతోందని గిరిజనులు ఆవేదన వెక్తం చేస్తున్నారు.



# సిఐ రాయుడు విజయకుమార్ నుంచి ప్రాణహాని..!

**చంపేస్తామని ఫోన్లు చేసి బెదిరిస్తున్నారు..!...పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు లేవు**

**ఆమరణ నిరాహార దీక్షకు సిద్ధమని ప్రకటన...మాజీ కార్పొరేటర్, కార్మికనాయకుడు వాసంశెట్టి ఆందోళన**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్ 04 సూర్య న్యూస్:** ప్లాన్ ప్రకారం ఒక యువకుడు ట్రాప్ చేసిన యువతికి న్యాయం చేయాలని అప్పట్లో బొమ్మూరు సిఐగా ఉన్న రాయుడు విజయకుమార్ ఫిర్యాదు చేయడానికి వెళితే తన నుంచి 50 వేలు ఫోన్ పే ద్వారా, 20 వేలు నగదు రూపంలో లంచం తీసుకుని న్యాయం చేయకపోగా తనను మోసం చేసి ఇబ్బందులకు గురిచేస్తున్నారని ప్రస్తుతం పెనుగొండ సిఐగా పనిచేస్తున్న అదే పోలీసు అధికారిపై రాజ మహేంద్రవరానికి చెందిన మాజీ కార్పొరేటర్, సీనియర్ కార్మిక నాయకుడు వాసంశెట్టి గంగాధర్ సంచలన ఆరోపణలు చేసారు. ఆ బాధిత యువతికి న్యాయం చేయడానికి పదే పదే ఇబ్బందులకు గురిచేసారని, దానిపై డిఎస్పీ, ఎస్పీ, డిఐజి, ఐజి, అడిషినల్ డిజి వరకు అందరికి ఆధారాలతో సహ ఫిర్యాదు చేసినా ఎవరికి వారు పోలీసు శాఖకు చెందిన అతడికే కొమ్ముకాస్తున్నారని ఆరోపించారు. స్థానిక వై%-%జంక్షన్‌లో ఉన్న ఆనంరోటరీ హాల్‌లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దీనిపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేసానని దాన్ని ఉప సంహరించుకోవాలని ఫోన్ల ద్వారా గుర్తు తెలియని వ్యక్తులు చంపేస్తామని బెదిరింపులకు గురిచేస్తున్నారని, ఇదే తన మరణ వాంగ్మూలంగా భావించి తనకు న్యాయం చేయకపోతే తనకు ఏం జరిగినా పోలీసు శాఖే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఒక వ్యక్తి తనను అనుసరిస్తున్నాడని ఫొటోతో పాటు త్రీ టౌన్‌లో ఫిర్యాదు చేసానని అయినా ఇంతవరకు అతడిపై చర్యలు తీసుకోలేదన్నారు. సదరు సిఐతో పాటు మరొక ముగ్గురు సిఐలు ఇటీవల విజయవాడలో జరిగిన దసరా మహెూత్సవాల్లో విధుల నిర్వహణకు వెళ్లి పేకాట ఆడారని, ఈ వీడియో తనకు రావడంతో దాన్ని సామాజిక మాధ్యమంలో, ఆ తరువాత కొన్ని మీడియా సంస్థలకు అందచేస్తే వారు ప్రసారం చేసారని అయినా అతడిపై చర్యలు తీసుకోవడానికి పోలీసు శాఖ వెనుకాడుతోందని ఆందోళన వ్యక్తం చేసారు. నేను అన్ని ఆధారాలతో ఫిర్యాదు చేస్తే కనీసం ఎఫ్ఐఆర్ కూడా వేయలేదని, త్రీ టౌన్‌లో ఫిర్యాదు చేస్తే రసీదు కూడా ఇవ్వలేదని ఆరోపించారు. రెండ్రోజుల కితం జిల్లా అడిషినల్ ఎస్పీ తనను పిలిపించి తాను చేసిన ఫిర్యాదుపై స్టేట్ మెంట్ రికార్డు చేసుకున్నారని, కానీ ఇంతవరకు ఎటువంటి చర్యలు లేవన్నారు. కనీసం తాను ఫిర్యాదు చేసిన వారి వద్ద నుంచి స్టేట్‌మెంట్ రికార్డు చేయడానికి కూడా వెనుకాడుతున్నారని ఆరోపించారు. తక్షణం అతడిని విధుల నుంచి సస్పెండ్ చేసి తనకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసారు. అలా చేయని పక్షంలో తన ఇంట్లోనే ఆమరణ నిరాహార దీక్ష చేస్తానని వెల్లడిరచారు. దివాన్‌చెరువుకి చెందిన సర్వసిద్ధి నాగరాజు అనే మరో బాధితుడు మాట్లాడుతూ తనకు అమ్మిన స్థలానికి సంబంధించిన లింకు డాక్యుమెంట్లు ఇవ్వకుండా మోసం చేసారని బొమ్మూరు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసానని దాన్ని పట్టించుకోకుండా తనను రెండేళ్లుగా పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పారని ఆందోళన వ్యక్తం చేసారు. 112కి ఫిర్యాదు చేసినందుకు తనను స్టేషన్‌కు పిలిచి చిత్రహింసలకు గురిచేసారని, ఆసుపత్రిలో చికిత్స కూడా చేయనివ్వలేదని, తనకు జరిగిన అన్యాయం మరెవరికి జరగకూడదనే ఉద్దేశ్యంతో పురుగుల మందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించానని, దీనిపై తన భార్య ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. సిఐ రాయుడు విజయకుమార్ అండతోనే బొమ్మూరు పోలీసులు తనను తీవ్రంగా వేధింపులకు గురిచేసారని ఆరోపించాడు. తనకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేడుకున్నారు.






## కోటివత్తులతో సముద్రునికి కార్తీక కుంభ హారతి

**కాకినాడ బ్యూరో నవంబర్ 04 సూర్య న్యూస్** జైగణేశ్వర జయము జయము పరమేశ్వర క్రోధినామసంవత్సర కార్తీకమాస తొలి సోమవారం సందర్భం గా కాకినాడ స్వయంభూ భోగి గణపతి పీఠం ఆధ్వర్యంలో రూరల్ వాకలపూడి సూర్యారావుపేట సముద్రతీరం నందు సుప్రభాత వేళలో సముద్రునికి కోటివత్తులతో కార్తీక పూర్ణకుంభ హారతిని సనాతన రీతిలో శాస్త్రోక్తంగా నిర్వహించడం జరిగింది. శ్రీవారి సేవా సమాజం సభ్యులు కలశ ప్రతిష్ట పసుపు కుంకుమలతో అష్టోత్తర పూజ పంచామృత అభిషేకం చేపట్టి సముద్ర జలాల్లోకి పట్టు వస్త్రంతో మంగళకర సంకీర్తనల నడుమ నైవేద్య నివేదనలు సమర్పించారు. విష్ణు శివ లలితాదేవి సహస్రస్తోత్రనామ పారాయణ నిర్వర్తించి హారతులందుకున్నారు. స్వయంభు వెలిసిన తీరాల్లో అక్కడి పీఠం ఉపాసకులు సముద్రునికి పూర్ణకుంభహారతి తో ఆరాధన చేయడం సనాతన సంప్రదాయమని విశ్వసంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ ప్రకృతిని పర్యావరణాన్ని భగవంతుని స్వరూపంగా ఆరాధించాలని పాల సముద్రం నుండి అమృత వైభవం ఆవిర్భవించిన క్షీర సాగర మధనం ఇందుకు సంకేతంగా భోగి గణపతి పీఠం తెలియజేసింది.




## భగవద్గీత -జీవనగీత: డాక్టర్ మల్లు వేంకటరెడ్డి

**నందికొట్కూరు నవంబర్ 04 సూర్య న్యూస్** భగవద్గీత మానవుడు ఎలా శ్రేష్ట మానవుడుగా పరిణతి చెందవలెనో, జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవలెనో తెలుపుతుందని, భగవద్గీత జీవనగీత అని, తిరుమల తిరుపతి దేవస్థానము లు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. నంది కొట్కూరు పట్టణంలోని నవనంది విద్యాసంస్థలలో ఏర్పాటు చేసిన మానవులందరికీ భగవద్గీత పుస్తక ప్రసాదం విద్యార్థులకు ఉచితంగా అందించే కార్యక్ర మంలో వారు విద్యార్థులను ఉద్దేసించి భగవద్గీతపై ప్రవ చించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఉమ్మడి కర్నూలు జిల్లా విశ్రాంత వైద్య అధికారి డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతూ విద్యార్థులకు భగవద్గీత పాఠ్యాంశంగా ప్రవేశపెట్టాలని, అప్పుడే సమాజంలో దుష్పరిణామాలు దూరమవుతాయన్నారు. నవనంది విద్యాసంస్థల అధినేత శ్రీధర్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో ధర్మ ప్రచార మండలి సభ్యులు శివశంకర రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థులందరికీ మానవులందరికీ భగవద్గీత ఉచిత పుస్తక ప్రసాదం అందించారు.





## రైతు సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం

**ఎమ్మెల్యే మద్దిపాటి**

**గోపాలపురం నవంబర్ 04 సూర్య న్యూస్:** రైతే దేశానికి వెన్నెముక, రైతును అన్ని విధాల ఆదుకోవడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు అన్నారు. సోమవారం స్థానిక సొసైటీ రైతు సేవ కేంద్రం వద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని లాంచనంగా ప్రారంభించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మద్దిపాటి. వెంకటరాజు మాట్లాడుతూ రైతు సంక్షేమం కోసం, రైతును పూర్తిగా బలోపేతం చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, రైతులు ధాన్యం అమ్మిన 24 గంటల్లో తమ ఖాతాల్లో నేరుగా అమౌంట్ పడుతుందని అన్నారు. గత ప్రభుత్వ పాలనలో, రైతులకు గోని సంచులు లేక, దళారులపై ఆధారపడి ఉండేవారని , గోపాలపురం నియోజకవర్గ రైతులకు అనపర్తి మిల్లులకు ధాన్యాన్ని పంపే విధంగా అనుమతులు ఇచ్చారని అన్నారు..అనేక ఇబ్బందులకు గురయ్యారు అన్నారు. రైతులను మానసిక శోభకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులకు సుమారు1 700 కోట్ల రూపాయలు ధాన్యం బకాయిలు రావాల్సి ఉందని అన్నారు. గతంలో రాక్షస పాలనకు మన ప్రజలు 151 ఎమ్మెల్యే సీట్లు ఇచ్చిన ప్రజలు రామరాజ్యం కోసం నేడు కూటమి ప్రభుత్వానికి164 ఎమ్మెల్యే స్థానాల్లో గెలిపించి మాపై గురుతర బాధ్యతను పెంచారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 12 లక్షల కోట్ల రూపాయలు అప్పులు ఊబిలోనికి,నెట్టిందని అన్నారు. అనంతరం మండల తాసిల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్సీ ఓటు నమోదు పత్రాలను పరిశీలించారు. మండలంలో సీఎం రిలీఫ్ ఫండ్, వాదాల కుంట గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా 50వేల రూపాయలు చెక్కునూ , సగ్గొండ గ్రామపంచాయతీలో రూ.75, వేల785, చెరుకమెల్లిలో ఎల్ ఓ సి లక్ష రూపాయలు, చెరుకుమే ల్లిలోరూ.30,281, జగన్నాథపురంలోరూ.30.286, జగన్నాథపురం లో27,070, సుమారుగా మూడు లక్షల రూపాయలు .ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో, మండల తాసిల్దార్ సిహెచ్ విద్యాపతి, మండల వ్యవసాయ అధికారి బి రాజారావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, హెూతా .రాజబాబు, కొర్లపాటి రాము, వడ్లమూడి రమేష్,.జేష్ట శ్రీధర్, నూతింగి .దొరబాబు, కూనపోం.ప్రసాద్, రమేష్, రైతులు నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కి హాజరైన
## రాష్ట్ర బిజెపి అధ్యక్షు రాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి

**రాజమహేంద్రవరం (సిటీ )నవంబర్ 04సూర్య న్యూస్:** ఆస్ట్రేలియాలో జరుగుతున్న 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ కి హాజరైన రాష్ట్ర బిజెపి అధ్యక్షు రాలు, ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి పలు అంశాలు ప్రస్తావిస్తు న్నారు. కామన్వెల్త్ మహిళా పార్లమెంటు స్టీరింగ్ కమిటి చర్చల్లో భారత్ తరపున పాల్గొనే అవకాశం రావడం గర్వించదగ్గ విషయంగా ఆమె సంతోషం వ్యక్తంచేసారు. భారత్ చాప్టర్ తరపున నా దేశానికి ప్రాతినిధ్యం వహించి, ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను, ప్రత్యేకించి మహిళలకు ఉద్దేశించిన పథకాల గురించి వివరంగా చర్చించే అవకాశం కలిగినందుకు గర్విస్తున్నాను అని ఎంపీ పురందేశ్వరి పేర్కొన్నారు. 8వ తేదీ వరకు కాన్ఫరెన్స్ చర్చల్లో పాల్గొని, 11వ తేదీన స్వదేశానికి ఆమె తిరిగి వస్తారు.



# రైతుల స్వేచ్ఛ ప్రభుత్వం తెలుగుదేశ ప్రభుత్వం

**దేవరపల్లి అక్టోబర్ 04 సూర్య న్యూస్ :** రైతు సంక్షేమ ప్రభుత్వం ఎన్డీఏ పాలన కొనసాగుతున్నంలో నాలుగు నెలల ఆర్థిక సంక్షోపాలు ఉన్నప్పటికీ ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అహర్నిశలు కృషి చేసి రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లడానికి విరురు అనేక ప్రక్షాళనలతో కూడిన నిర్ణయాలు తీసుకుని రాష్ట్రా పరిపాలన పరిరక్షిస్తున్నారు. ఓ పక్కన రైతుల ధాన్యాన్ని కొనుగోలు చేసి 24 గంటల్లో రైతుల అకౌంట్లోకి జమ చేస్తున్నారు గతంలో అనేక అవాతాకవలు వచ్చిన వాటిని సక్కది ద్దు కుంటూ పరిపాలన చాగిస్తున్నారు నువ్వు పక్కన రైతు సేవా కేంద్రాల ద్వారా ధాన్యం కొనుగోలు చేసి రైతుకు స్వేచ్ఛ కల్పించారు ధాన్యం కొనుగోలు చేయడం అమ్ముకోవడంలో కల్పించారు ధాన్యం అమ్మిని 24 గంటల్లో అకౌంట్ లోకి డబ్బులు జమ అయ్యేలా స్వేచ్ఛ కల్పించారు గతంలో అనేక అంక్షలు రైతులు మీద కల్పించారు రైతులు కొనుగోలు చేసిన ధన్యన్ని వారు నిర్దేశించిన మిల్లులోనే అమ్మాలని అక్కడి నుంచి రైతు 24 గంటల్లో అనుకోని అమ్ముకునే విధంగా రైతుకు స్వేచ్ఛ కల్పించారు అదేవిధంగా ఈ నియోజకవర్గంలో నలుగు మండలాలు ధాన్యం కొలువు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు నల్లజర్ల మండలం దేవరపల్లి గోపాలపురం మండలలో ఏర్పాటు చేయడం జరిగింది ఇన్ని రకాలన్నీ నిర్ణయాలు తీసుకొని రైతు పక్షాన నిలబడింది ఈ ప్రభుత్వం మరొపక్క సొసైటీ ఎన్నికల జరపకుండా ఇష్టం వచ్చిన వారిని పెట్టి సొసైటీలను నిర్వీరామ్ చేసిదాన్నరు పూర్తిగా దంచం చేసిదన్నారు ఇప్పుడు స్వతంత్రంగా అనేక ప్రణాళికలు చేసి గ్రామీణ ప్రాంతంలో కూడా ఇస్తారంప చేయాలా ని నారా చంద్రబాబునాయుడు యుడు ఆలోచన చేస్తున్నారు ఇది పూర్తిగా రైతులు పక్కన ఉన్న ప్రభుత్వం రైతులు అన్ని రకాల స్వేచ్ఛలు కల్పించారు ముందుగా ఎర్నగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వేణుగోపాలప్రాథమిక వ్యవసాయ సమం లో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ లో ప్రారంభోత్సవం చేసింది అదేవిధంగా మొక్కలు నాటే కార్యక్రమం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గోపాలపురం నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి దొడ్డిగర్ల సువర్ణరాజు సొసైటీ కార్యదర్శి ఎం వేణు మండ పెదబాబు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో
# పరిష్కరించాలి

**సీఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులను త్వరితగతిన పరిష్కరించాలి**

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలు నవంబరు 04 సూర్య న్యూస్** ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కు సంబంధించి వచ్చే ప్రజా సమస్యలను చిత్తశుద్ధితో





పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సునయన ఆడిటోరియంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసెల్ సిస్టమ్ – పిజిఆర్ఎస్) కార్యక్రమం ద్వారా జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. ఫిర్యాదుల స్వీకరణ అనంతరం జిల్లా కలెక్టర్ ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులతో సమీక్షించారు.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను జాప్యం లేకుండా సంతృప్తికరమైన పరిష్కారమివ్వాలని కలెక్టర్ ఆదేశించారు.. కొంతమంది అధికారులు వచ్చిన అర్జీకి సరైన ఎండార్స్మెంట్ ఇవ్వడం లేదని కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు..కొన్ని శాఖల అధికారులు సంబంధం లేని అంశాలను అప్లోడ్ చేయడం పై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు..ఇలా అప్లోడ్ చేసిన వెల్దుర్తి ఈఓపిఆర్డీ పై చార్జెస్ ఫ్రేమ్ చేయాలని కలెక్టర్ జిల్లా పరిషత్ సీఈఓ , డిపిఓ ను ఆదేశించారు. అదే విధంగా కర్నూలు మున్సిపాలిటీకి సంబంధించిన టౌన్ ప్లానింగ్ విభాగపు అధికారిపై కూడా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఎండార్స్మెంట్, విచారణ నివేదిక లను అప్లోడ్ చేయడంపై అధికారులకు సరైన స్పష్టత లేదని, ఈ అంశాలపై జిల్లా అధికారులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయాలని కలెక్టర్ డిఆర్ఓను ఆదేశించారు. సిఎం కార్యాలయం నుంచి వచ్చిన ఫిర్యాదులు 20 పెండింగ్ లో ఉన్నాయని, వాటికి అత్యంత ప్రాధాన్యతను ఇస్తూ, సరైన విధంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అలాగే రీఓపెన్ కేసులకు సంబంధించి మొత్తం 21 కేసులు పెండింగ్ లో ఉన్నాయని, అందులో రెవెన్యూ లో 14, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ లో 3, సర్వే లో 2, పంచాయతీ రాజ్ 2, పోలీసు, ఆర్డబ్ల్యుఎస్ వద్ద ఒక్కొక్కటి ఉన్నాయని వాటిని త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, డిఆర్ఓ సి.వెంకట నారాయణమ్మ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు కొండయ్య, చిరంజీవి, నాగ ప్రసన్న లక్ష్మి, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంఖు స్థాపన చేసిన
# ప్రత్తిపాటి పుల్లారావు

**చిలకలూరిపేట నవంబర్ 04సూర్య న్యూస్** నాదెండ్ల మండలం ఇర్లపాడు గ్రామంలో పంచాయతీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ నిధులు 5 లక్షల రూపాయల అంచనా



వ్యయంతో, గ్రామంలో అంతర్గత రహదారులు మరియు సైడుకాలువల (డ్రైనేజీలు) నిర్మాణానికి మాజీ మంత్రి వర్యులు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు,శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు సోమవారం ఉదయం శంఖుస్థాపన చేయడం జరిగింది.ఈ సందర్భంగా ప్రత్తిపాటి పుల్లారావు మాట్లాడుతూ 4500 కోట్ల రూపాయల వ్యయంతో రాష్ట్రంలో ఉన్న అన్ని గ్రామాలలో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలకు తెలుగుదేశం ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలియజేసారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జి తోట రాజా రమేష్,మండల పార్టీ అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, ఎండిఓ స్వరూపా రాణి, రంగనాథుల నాగేశ్వరరావు, పూర్ణే హనుమంతరావు, క్లస్టర్ ఇన్చార్జి ప్రసాద్ తదితరుల పాల్గొనడం జరిగింది.

## సమాచార హక్కు చట్టం
# అవగాహన సదస్సు

**అమడగూరు, నవంబర్ 04 సూర్య న్యూస్:** మండల కేంద్రం లోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో సోమవారం నాడు ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు కదిరి



సహాయ వ్యవసాయ సంచాలకులు సత్యనారాయణ , డి. ర్.సి సహాయ వ్యవసాయ సంచాలకులు సనావుల్లా అమడగూరు మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందికి సమాచార హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ మాట్లాడుతూ ఈ చట్టం ద్వారా సమాచారం కోరినప్పుడు 30 రోజులలోగా అడిగిన సమాచారాన్ని అందజేయాలని, అధికార యంత్రాంగం ,పారదర్శకత, జవాబుదారీతనం , తీసుకు రావడానికి ఈ చట్టం రూపొందించబడిందని అధికార యంత్రాంగాలు అదుపులో ఉన్న సమాచారాన్ని ప్రజలకు అందుబాటులోకి తెచ్చేందుకు పౌరులకు ఉన్న హక్కును చట్టబద్ధం చేయడం కొరకు కేంద్ర సమాచార కమిషన్ మరియు రాష్ట్ర సమాచార కమిషన్ దీనిని నెలకొల్పడం జరిగింది. ప్రభుత్వం వాటి రంగాలు ప్రజలకు జవాబు దారిగా ఉండాలని సమాచార హక్కు చట్టంలో గల విధివిధానాల గురించి సమగ్రంగా వివరించారు అలాగే ఏడిఏ సత్యనారాయణ మరియు సనావుల్లా రైతు పొలంలో కంది పంటను సందర్శించి కంది పూతదశలో వేప గింజల కషాయం 5 ఎంఎల్ ఒక లీటర్ కి, అలాగే పచ్చ పురుగు నివారణకు క్లోరి ఫైరి పాస్ 2.5 ఎంఎల్ మరియు అసిపేట్ 1 గ్రామ్ లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అలాగే వరి, వేరుశనగ వివిధ పంటలలో పురుగులు ,తెగుళ్ల యాజమాన్య పద్ధతుల గురించి వివరించారు .అలాగే వ్యవసాయ శాఖలో ప్రస్తుతం ఉన్న పథకాలు కార్యక్రమాలకు సంబంధించిన పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వెంకటరమణాచారి,ఎఇఓ వెంకటేష్, రైతు సేవ కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఉల్లి రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటాం

**అటు రైతుకు, ఇటు వినియోగదారుడికి మేలు చేకూరే విధంగా చర్యలు చేపడుతాం...రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వం**

**రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆన్లైన్ పని చేయని పరిస్థితులలో వెంటనే ఆఫ్లైన్ లో కొనుగోలు చేసేలా చర్యలు చేపట్టాం**

**జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు**

**కర్నూలు నవంబర్ 04 సూర్య న్యూస్** ఉల్లి రైతుకు నష్టం జరగకుండా చర్యలు తీసుకుంటామని జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల







రామానాయుడు పేర్కొన్నారు.సోమవారం కర్నూలు ఉల్లి మార్కెట్ యార్డ్ ను జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి వర్యులు నిమ్మల రామానాయుడు, రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్ పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమన్నారు.. రైతులకు నష్టం, కష్టం లేకుండా పరిపాలన సాగాలనేది రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల ఆకాంక్ష అన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు కర్నూలు ఉల్లి మార్కెట్ యార్డును సందర్శించామన్నారు.కడప, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాలతో పాటు తెలంగాణ, మహారాష్ట్ర నుండి కూడా కర్నూల్ మార్కెట్ యార్డ్ కు పెద్ద ఎత్తున ఉల్లి వస్తోందన్నారు..అటు రైతుకు, ఇటు వినియోగదారుడికి మేలు చేకూరే విధంగా చర్యలు చేపడతామని మంత్రి తెలిపారు.గత పది రోజులుగా కర్నూల్ ఉల్లి మార్కెట్ గురించి వార్తలలో ప్రచురితం అవుతున్న ఉల్లి కథనాలను ఎప్పటికప్పుడు పరిశీలన చేస్తున్నామన్నారు.. ఈ కథనాల గురించి మంత్రి, కలెక్టర్, సెక్రెటరీ లతో కూడా ఎప్పటికపుడు చర్చిస్తున్నామన్నారు.గత నెలలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈనామ్ పోర్టల్ లో సాంకేతికంగా సమస్యలు రావడంతో కొన్ని ఇబ్బందులు ఎదురయ్యాయన్నారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా ఆన్లైన్ పని చేయని పరిస్థితులలో వెంటనే ఆఫ్లైన్ లో కొనుగోలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు.గత అక్టోబర్ నెలలో కర్నూలు మార్కెట్ యార్డ్ కు 2 లక్షల 25 వేల క్వింటాళ్ల ఉల్లి వస్తే, గత ఏడాది అక్టోబర్ లో కేవలం 52 వేల క్వింటాళ్ల ఉల్లి మాత్రమే వచ్చిందన్నారు.. గత సంవత్సరం కంటే 4 రెట్లు అధికంగా దిగుబడి వచ్చినా రైతుకు నష్టం జరగకుండా కొనుగోలు చేయడం జరిగిందన్నారు..గత నెలలో కొనుగోలు చేసిన ధర కూడా సగటుగా 3 వేల 180 రూపాయలతో కొనుగోలు చేయడం జరిగిందన్నారు. గత ప్రభుత్వంలో అక్టోబర్ నెలలో కేవలం 52 వేల క్వింటాళ్ల ఉల్లి మాత్రమే వచ్చినప్పటికీ కూడా వారు కొనుగోలు చేసింది సగటుగా 2 వేల 400 రూపాయలు మాత్రమే అన్నారు.. గతం లో కంటే 4 రెట్లు దిగుబడి అధికంగా వచ్చినా, గత ప్రభుత్వం ధరలకంటే ఎక్కువ ధర ను రైతులు పొందారన్నారు. మార్కెట్ యార్డ్ లో ఉన్న రైతులతో మాట్లాడినప్పుడు వర్షాలు పడ్డం వల్ల ఎకరానికి దిగుబడి 70 నుండి 80 క్వింటాళ్ల వరకు పెరిగిందని రైతులు చెప్పారన్నారు.దిగుబడి ఎంత వచ్చినా రైతులకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా కొనుగోలు చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుందన్నారు..కర్నూలు మార్కెట్ యార్డ్ లో రెండు షెల్టర్లను ఏర్పాటు చేయడంతో పాటు హమాలీలకు తగిన సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.. అలాగే ట్రాఫిక్ సమస్యను కూడా పరిష్కరించేందుకు తగిన చర్యలు తీసుకుంటామన్నారు.గత ప్రభుత్వం వ్యవసాయం, హార్టికల్చర్ లను గాలికొదిలేసిందన్నారు..గత ఐదేళ్ల కాలంలో ఒక ఎకరానికి కూడా డ్రిప్ ఇరిగేషన్ ఇవ్వలేదని, ఇరిగేషన్ ను కూడా నీరు కార్చారన్నారు.. 2014–19 సంవత్సరంలో తమ ప్రభుత్వం రాయలసీమ ప్రాంతాలకు 11వేల కోట్ల రూపాయల నిధులు ఖర్చు పెట్టడం జరిగిందని, గత ప్రభుత్వం 5 ఏళ్ల పరిపాలనలో కనీసం 2 వేల కోట్ల రూపాయల నిధులను కూడా రాయలసీమ ప్రాంతాలకు ఖర్చు పెట్టలేదన్నారు. రైతాంగానికి ఉపయోగపడే విధంగా అటు ఇరిగేషన్ వ్యవస్థను,ఇటు రైతాంగాని కాపాడుకునే విధంగా ముందుకు వెళ్తామన్నారు.చుట్టుపక్కల ఉన్న 8 జిల్లాలకు కర్నూలు మార్కెట్ యార్డ్ నడిబొడ్డున ఉన్నందున రైతులు ఇబ్బంది పడకుండా, దళారులు సిండికేట్ అవ్వకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. కోడుమూరులో కూడా ఉల్లిమార్కెట్ ను అభివృద్ధి చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. తొలుత మంత్రి ఉల్లి రైతులతో మాట్లాడి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. లాలప్ప, రామాంజనేయులు అనే రైతులతో మాట్లాడుతూ ఎకరానికి ఎంత ఖర్చు అవుతుంది? ఎంత దిగుబడి వస్తుంది? ట్రాన్స్పోర్ట్ చార్జీలకు ఎంత ఖర్చు అవుతుంది? తదితర విషయాలను అడిగి మంత్రి తెలుసుకున్నారు.కార్యక్రమంలో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రివర్యులు టి.జి.భరత్, కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు, జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా, జాయింట్ కలెక్టర్ డా.బి.నవ్య, కర్నూల్ ఆర్డీవో సందీప్ కుమార్, మార్కెట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కుష్టు వ్యాధి పై విద్యార్థులకి
# అవగాహన కల్పించిన అధికారులు

**యాడికి నవంబర్ 4 సూర్య న్యూస్ :**మండల కేంద్రంలో ఉన్నటువంటి ఉర్దూ స్కూల్ నందు సోమవారం జాతీయ కుష్టు నిర్మూలన కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు లెప్రసీ



పైన అవగాహన కల్పించడం జరిగింది.చర్మంపై స్పర్శ లేని మచ్చలు మందమైనా మెరిసే జిడ్డుగల చర్మం, అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకపోవడం కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం, చేతి వేళ్ళు. కాలు వేళ్ళు వంకర తిరిగి అంగవైకల్యం రావడము ఇలాంటి లక్షణాలుంటే మల్టీ డ్రగ్ థెరపీ ద్వారా అంగవైకల్యం రాకుండా నివారించవచ్చునని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను పరీక్షించడం జరిగినది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పారామెడికల్ ఆఫీసర్ రామచంద్ర సూపర్వైజర్ రాంప్రసాద్ గౌడ్, ఎం.ఎల్.హెచ్.పి శ్వేతమాధురి,ఆశ కార్యకర్తలు సుజాత,వరలక్ష్మి ఉర్దూ స్కూలు హెడ్మాస్టర్ ఖాదర్ వల్లి మరియు ఉర్దు స్కూలు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

## అలాగే గౌతమీ గ్రంథాలయానికి
# ఎంతో ప్రాముఖ్యత

**ఈ గ్రంథాలయం చాలా ప్రాచీనమైనది**

**రాజమహేంద్రవరం సిటీలో పలు అభివృద్ధి పనులకు ప్రారంభించిన**

**శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనువాస్**

**రాజమహేంద్రవరం (సిటీ) నవంబర్04సూర్య న్యూస్:** రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)పలు అభివృద్ధి పనులకు ప్రారంభించారు. రుడ ఆధ్వర్యంలో 11.50





లక్షలతో సదరు పార్కును ఆయన ప్రారంభించారు. అలాగే రుడా ఆధ్వర్యంలో గౌతమీ గ్రంథాలయంలో 33 లక్షలతో నిర్మించిన కాంపౌండ్ వాల్, లైటింగ్ ఆర్చ్, చదువుకునే హాల్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలు ఆహ్లాదకరంగా గడిపేందుకు పార్కులు ఉపయుక్తంగా ఉంటాయని, వాటిని అవసరాలకు తగ్గట్టు అభివృద్ధి చేసుకోవాలన్నారు. ప్రజలకు కావాల్సిన సౌకర్యాలు కల్పించేందుకు తమ ప్రభుత్వం ముందుటుందన్నారు. అలాగే గౌతమీ గ్రంథాలయానికి ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఈ గ్రథాలయంలో లభించే పుస్తలు చదువుకునే ఎంతో పేద విద్యార్థులు ఉన్నత స్థాయిలో ఉన్నారన్నారు. ఈ గ్రంథాలయం చాలా ప్రాచీణమైనదన్నారు. చరిత్రలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కాలానుగుణంగా ఈ గ్రంథాలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. పార్టీ నాయకులు, గ్రంథాలయ సిబ్బంది, రుడా అధికారులు, సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కడియం బుర్రిలంక నర్సరీ కూలి రౌతు కస్తూరి హత్య అత్యాచారం

**కాస్తూరి హత్య ఇది గంజాయి మాఫియా**

**రాజమహేంద్రవరం రూరల్ నవంబర్ 04 సూర్య న్యూస్:** బుర్రిలంక నర్సరీ కూలి రౌతు కస్తూరి హత్య అత్యాచారం సంఘటనపై బిజెపి నాయకులు విచారం వ్యక్తం చేశారు. కుటుంబాన్ని పరామర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. కుటుంబానికి బిజెపి అండగా ఉంటుందని తెలిపారు.ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రొంగల గోపి శ్రీనివాస్ మాట్లాడుతూ గంజాయి మత్తులో నలుగురు వ్యక్తులు కలసి అతి దారుణంగా అత్యాచారం చేసి హత్య చేసిన రౌతు కస్తూరి నర్సరీ కూలీగా పని చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ ఆత్మాభిమానంతో బ్రతికే ఒక మహిళ తనకు దివ్యాంగురాలు అయిన కుమార్తె గ్రాడ్యుయేట్ చదువుతున్న కుమారుడు ఉన్నారు తన భర్త పాపారావు కూడా కూలి పని చేసుకుంటున్నారు. పిల్లలు ఇద్దరికీ కస్తూరి అవసరం ఎంతో ఉంది. కస్తూరి మరణంతో కుటుంబం వీధిన పడింది ఈ సంఘటన వివరాలు తెలుసుకుంటూ ఉంటే చాలా బాధేస్తుంది సంఘటన జరిగిన పది రోజులకు గాని నేరస్తులను గుర్తించలేని బలహీనమైన స్థితిలో పోలీసు వ్యవస్థ ఉంది. కడియం మండలంలో వ్యవసాయ కూలీలకు ఇక్కడ యువకులకు గంజాయి ఎలా అలవాటయింది? ఎవరి ద్వారా లభిస్తుంది? అసలు సరఫరాదారులు ఎవరు? అని ప్రశ్నించారు ఈ అంశాలపై రాష్ట్ర ప్రభుత్వం ఆరా తీయవలసినటువంటి అవసరం ఉంది. కస్తూరి హత్య తో గంజాయి వ్యాపారస్తుల పట్ల



పోలీస్ మరియు ఎక్సయిజ్ అధికారుల ఉదాసీనత వైఖరి బయటపడింది. గంజాయి నేరస్తులను నగర ప్రాంత బహిష్కరణలు చేయాలి వారి ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలి గంజాయి వ్యాపారంలో భాగస్వామ్యం అయిన కుటుంబాల పై కూడా కేసులు పెట్టాలి గంజాయి కి బానిస అయిన యువకులపై నిఘా పెంచాలి నిరంతరం కౌన్సిలింగ్ చేయాలి అని డిమాండ్ చేశారు.గంజాయి నిర్మూలనలో అసలు దోషులను గుర్తించడంలో పోలీసులు అప్గ్రేడ్ అవ్వాలి. పోలీస్ అధికారులు స్టేషన్ గదుల్లో సెటిల్మెంట్లు వదిలి రాత్రి పగలు రోడ్లపై గస్తీ చేయాలని హెచ్చరించారు. కస్తూరి హత్య అత్యాచారం చూస్తే తనని ఎంత క్రూరంగా హింసించి హత్య చేసి అత్యాచారం చేశారో తెలుస్తుంది. ఆ నేరస్థులు మరియు ఈ గంజాయి వ్యాపారస్తులకు తగిన శిక్షపడినప్పుడే ఆ మహిళ ఆత్మ శాంతిస్తుంది. ప్రభుత్వం కుటుంబానికి అండగా నిలవవలసిన అవసరం ఉంది దివ్యాంగురాలు అయిన కుమార్తెను ఆదుకోవాలి. సొంత ఇల్లు కూడా లేని ఆ కుటుంబానికి ఇల్లు నిర్మాణం చేసి ఇవ్వాలి. గ్రాడ్యుయేట్ చదువుతున్న కుమారునికి ముందుగా జాబ్ గ్యారంటీ లెటరు అందించాలని ప్రభుత్వాన్ని బిజెపి కోరుతుందని జిల్లా కలెక్టర్ దృష్టి కూడా ఈ విషయాన్ని తీసుకొని వెళ్తామని చెప్పారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వంలో వివిధ శాఖలు సమన్వయంతో పని చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ పోలీస్ శాఖ ల మధ్య సరైన సమన్వయం లేకపోవడం వలన గంజాయి నిర్మూలించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందుతున్నాయని విమర్శించారు. కాస్తూరి నివాసానికి బిజెపి నాయకులు వెళ్లిన సమయంలో దివ్యంగురాలైన యువతి తల్లి ఫోటో చూపి ఏడుస్తున్న సంఘటన అందరిని అందరికి కన్నీళ్లు తెప్పించింది.